19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

శనివారం 15 నవంబరు 2025 | పేజీలు 8




గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్

రూ.5,22,471 కోట్ల పెట్టుబడులు - 2,67,239 ఉద్యోగాలు

గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

## రాష్ట్రం వైపు
# దిగ్గజ సంస్థల చూపు

సూర్యప్రతినిధి, ఒంగోలు



ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా నిలపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విశాఖలో రెండు రోజుల పాటు జరుగుతున్న సిఐఐ 30వ భాగస్వామ్య సదస్సులో గురువారం మంత్రి పాల్గొన్నారు. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన రంగంలో అనుభవం ఉన్న పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి గొట్టిపాటి పలు ఒప్పందాలను కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల్లో దాదాపు రూ.5,22,471 కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు జరిగినట్లు తెలిపారు. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,67,239 ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 13న రూ.2,94,787 కోట్ల విలువైన పెట్టుబడులు, 69,800 ఉద్యోగ అవకాశాలకు ఒప్పందాలు జరగడంతో పాటు, నవంబర్ 14న రూ.2,27,684 కోట్ల పెట్టుబడులతో పాటు సుమారు 1,97,439 ఉద్యోగ అవకాశాలు లభించాయని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. విండ్ - సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా,

మిగతా 6లో



గృహ, పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం సందర్భంగా ముంబయి ఎయిర్ పోర్టులో కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి స్వాగతం పలికిన కమిటీ ప్రతినిధులు.







# కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత

- సమన్వయంతో గ్రామ, వార్డు స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి
- నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి
- విపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి: ఎమ్మెల్యే జనార్ధన్ పిలుపు
- అట్టహాసంగా ఒంగోలు నియోజకవర్గ, మండల, నగర, క్లస్టర్, బూత్ నూతన కమిటీల ప్రమాణోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కష్టపడి పనిచేసే వారికే పార్టీలో రాజకీయ ప్రాధాన్యత ఉంటుందని, గ్రామ, బూత్ స్థాయి నుండి తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని గుంటూరు రోడ్డు పార్టీ కార్యాలయ ఆవరణలో ఒంగోలు నియోజకవర్గ నగర, మండల కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, గ్రామ కమిటీల సభ్యులకు 'ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన కమిటిలు పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విపక్ష

మిగతా 8లో

# పర్యాటక కేంద్రాలకు అన్ని హంగులు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ముంపు భాదితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: చీరాలలో శుక్రవారం శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య విస్తృతంగా పర్యటించారు. చీరాలలోని కోర్టు భవన సముదాయల ప్రాంగణంలో నూతనంగా కేంద్ర రాష్ట్రప్రభుత్వ నిధులు 20 లక్షలతో నిర్మించిన నూతన న్యాయవాదుల కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో ఎమ్మెల్యే కొండయ్య మొక్కను నాటారు. ఎమ్మెల్యే కొండయ్యను బార్ అసోసియేషన్ ప్రతినిధులు, కమిటీ సభ్యులు న్యాయవాదులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. న్యాయవాదులకు సౌకర్యాలు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల న్యాయవాద సంఘం అధ్యక్షులు

మిగతా 8లో




8 లో...

తెదేపాతోనే అభివృద్ధి, సంక్షేమం: ఎమ్మెల్యే ఏలూరి

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## అండర్-14 క్రికెట్ టీం కెప్టెన్‌గా అబ్దుల్ సాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా అండర్ 14 క్రికెట్ టీం లో బాపట్ల విద్యార్థి జిల్లా టీం కి కెప్టెన్ గా అబ్దుల్ సాద్ ఎంపికవడం ఎంతో గర్వకారణమని బాపట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునాథ్ తెలిపారు. శుక్రవారం నుండి జరగనున్న సెంట్రల్ జోన్ మ్యాచ్ అండర్ 14 జోన్ మ్యాచుల్లో గుంటూరు జిల్లా టీం ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తేవాలని బాపట్ల క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ దొప్పలపూడి రాం మోహన్ రావు , వైస్ ప్రెసిడెంట్ స్టాండ్లీ విమల్ కుమార్, తదితరులు తెలిపారు.



## ఉయ్యూరు జయలక్ష్మికి నివాళులు

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం మాజీ ఎంపీపీ మరియు చుండూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉయ్యూరు అప్పిరెడ్డి మాతృమూర్తి,మాజీ ఎంపీపీ,కీర్తిశేషులు ఉయ్యూరు జయలక్ష్మి ఇటీవల స్వర్గస్తులైనారు. ఉయ్యూరు జయలక్ష్మి పెదకర్మ సందర్భంగా శుక్రవారం మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్ బాబు,వైసీపీ నాయకులతో కలిసి జయలక్ష్మి చిత్రపటం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రంథాలయ శాఖలో వారోత్సవాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రంథాలయాలలో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ అధికారిణి నాళం విజయలక్ష్మి తెలియజేశారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం నిజాంపట్నం వైయస్సార్ స్మారక గ్రంథాలయ శాఖలో విజయలక్ష్మి ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 14వ తేదీ నుండి 20 వరకు వారం రోజులపాటు గ్రంథాలయంలో జరిగే వారోత్సవాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జరిగే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. అంతేకాక ఈరోజు బాలల దినోత్సవం మరియు జవహర్లాల్ నెహ్రూ జయంతి కావటం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు నాణ్యమైన విద్యతో వారి భవితకు పునాదులు వేద్దాం అని నెహ్రూ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ మెంబర్లు ఎస్.కె. తాజుద్దీన్, కే. శ్రీనివాసరావు, ఎస్ కే .సలీం, పి .గీతా పావని, వికాస్ పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,పాల్గొన్నారు.

## చీరాల పువ్వాడవారివీధిలో అగ్నిప్రమాదం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని పువ్వాడవారి వీధిలో ఓ మూడు అంతస్తుల భవనం ప్రాంగణంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ భవనంలోని మొదటి అంతస్తులో కొవ్వొత్తుల తయారీ పరిశ్రమను నిర్వహిస్తున్నారు.అయితే ఇంటి ప్రాంగణంలో గల కొవ్వొత్తుల తయారీకి ఉపయోగించే ముడి సరుకు, చెత్తకు తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది.ఈ అగ్ని ప్రమాదం లో ఇంటి ఆవరణలో పార్క్ చేసి ఉన్న మూడు ద్విచక్ర వాహనాలకు మంటలు అంటుకొని పూర్తిగా కాలిపోయాయి. ఫైర్ సిబ్బంది స్థానికులు మంటలను ఆర్పి వేశారు.ఈ అగ్ని ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో చోటుచేసుకుందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# జిల్లాకు నాలుగు ఆటిజం సెంటర్లు మంజూరు



సూర్య ప్రతినిధి బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కు 4 ఆటిజం కేంద్రాలు మంజూరు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం మంగళగిరి మండలం, చినికాకని గ్రామం నందు ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సపోర్ట్ సెంటర్ (ఆటిజం) ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ బాపట్ల జిల్లా కు 4 ఆటిజం కేంద్రాలు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో మొదటి సరిగా ఏర్పాటు చేసిన ఆటిజం సెంటర్ ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. బాపట్ల జిల్లాలో నాలుగు ఆటిజం సెంటర్లు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో 25 భవిత కేంద్రలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. భవిత సెంటర్లకు ఎక్కువ మంది పిల్లలు రావడం జరుగుతుందని, ప్రతి భవిత సెంటర్లలో సుమారు 40 నుండి 50 మంది పిల్లలు ఉన్నారని, రోజురోజుకు పిల్లలు ఎక్కువగా భవిత కేంద్రానికి వస్తున్నారని తెలిపారు. ఒక మంచి కాన్సెప్ట్ తో సమగ్ర శిక్ష అభియాన్ ఇది నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ బ్యాంక్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, స్తోమత లేని పిల్లలు బయటికి వెళ్లి ఎక్కువ డబ్బులు ఖర్చు చేసి ఫిజియోథెరపీ చేయించుకోలేరని అలాంటి వారందరూ ఆటిజం సెంటర్లో చేరుతున్నారని తెలిపారు. ఈ సెంటర్ ను అభివృద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం బాధ్యతని ప్రతి మండలంలో భవిత సెంటర్లులో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పీఎం శ్రీ సెంటర్లో ఉన్నటు వంటి ఆటిజం కేంద్రాలను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చి పిల్లలకు మేలు చేసే పని లో ఉన్నామని, డీఈఓ సమగ్ర శిక్ష అభియాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాష్ట్ర ప్రభుత్వానికి అడ్వైజర్ గా ఉన్న రామ కమల్ చేస్తున్నటువంటి కృషిని ప్రణాళికను ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పురుషోత్తం, సమగ్ర శిక్ష అభియాన్ ఈ ఈ. నాగజ్యోతి,ఏ ఈ రాజేష్, కోఆర్డినేటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో లక్ష బిల్వార్చన మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ హేమ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం 42వ లక్ష బిల్వార్చన మహోత్సవం నిర్వహించనున్నట్లు శ్రీ హేమవిటలేశ్వర సేవాసమాజం మరియు భక్తులు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రభాత సంకీర్తన,గం 8 ల నుండి మారేడు దళములతో భజన సమాజంతో సంకీర్తన,అనంతరం విఘ్నేశ్వర పూజ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఒంటి గంటకు బిల్వార్చన గం 2ల నుండి కుంకుమార్చన,గం 3ల నుండి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి పూజ,గం 4 ల నుండి నందీశ్వర స్వామి వారి పూజ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.గం 7ల నుండి జ్యోతిర్లింగార్చన, అఖండ జ్యోతి దీపారాధన, మంత్రపుష్పం, ఆశీర్వచనాలు ఉంటాయన్నారు. బిల్వార్చన పూజా కార్యక్రమంలో కుంచె శంకరరావు, రామకోటేశ్వరమ్మ, జవ్వాది కోటయ్య, పద్మ, ఆలా వెంకటేశ్వరరావు, వెంకట బసవమ్మ, అప్పికట్ల వెంకట దుర్గారావు, భూలక్ష్మి వడ్డీ శ్రీనివాసరావు, సత్యవతి దంపతులు పాల్గొంటా రన్నారు.

## శివాలయంలో భక్తులకు వన సమారాధన





కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వరస్వామి శివాలయంలో కార్తీక మాసంను పురస్కరించుకుని భక్తులకు మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వాసు దేవశాస్త్రి ఆధ్వర్యంలో రావి నాగ మల్లేశ్వరరెడ్డి, అక్కల శివ శంకర్ రెడ్డి దంపతులు కార్తీక వన సమారాధన బాగంగా సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు,ఎట్రా శ్రీనివాసరెడ్డి, శీలం సాంబిరెడ్డి, వల్లూరి రాఘవేంద్రరావు,తవ్వా చైతన్య కుమార్ తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తునుగుంట్ల రామ్మోహన్ రావు,పానుగంటి హరినాధాబాబు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



బాపట్ల మేజర్‌న్యూస్: గత 15 సంవత్సరాలుగా ప్రతి ఏటా కార్తీక్ మాసంలో శ్రీ లలితా త్రిపుర సుందరి పీఠం ఆధ్వర్యంలో ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించటం ఆ స్వామి నాకు ఇచ్చిన గొప్ప వరం అని నిర్వహులు నెమలి కంటి హనుమంతరావు తెలిపారు. పట్టణంలోని కోనా ప్రభాకర్ రావు కళాక్షేత్రం ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తులు ఈ ఏడాది సుమారుగా 1000 మంది శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించుకోవడం విశేషం. ఈ ఉచిత వ్రతాలు అర్జీ ధర్మ పీఠం సౌజన్యంతో భక్తుల సహకారంతో పండిత్ శ్రీమన్ ముత్తేవి శ్రీనివాస శశికాంత్ పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా నిర్వహించబడుతున్నాయి. వచ్చిన భక్తులు అందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఎండూరి వెంకట అప్పలాచార్యులు రొంపిచర్ల కేశవాచార్యులు మణికంఠ పంగులూరి కౌండిన్య గూడూరి సాయి వెంకట్ బండి రాంబాబు కృష్ణ గౌడ్ అంజిరెడ్డి ప్రశాంత్ యశ్వంత్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన దోనేపాటి మౌర్యుడు

పిట్టలవాని పాలెం, మేజర్‌న్యూస్ : ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి అండర్ 14 వ బాలుర విభాగం వాలీబాల్ లో విశిష్టత ప్రతిభ కనపర్చిన బాపట్ల జిల్లా పిట్లవానిపాలెం మండలం కాజీ పాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి దోనేపాటి మౌర్యుడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కరిముల్లా తెలిపినారు. ఈ నెలాఖరి లో నెల్లూరులో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో కూడా విశేషంగా రాణించాలని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి. భూపతిరావు ఆకాంక్షించారు. ప్రధాన ఉపాధ్యాయుడు భూపతిరావు ఆకాశించినారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు దోనేపాటి మౌర్యుడికి వాలీబాల్ లో శిక్షణ ఇచ్చిన వ్యాయామడై ఉపాధ్యాయుడు షేక్ కరిముల్లాకు, విద్యా కమిటీ సాంబమూర్తి రాజు, ఉపాధ్యాయులు భూపతి రావు, ఉపాధ్యాయా ఉపాధ్యాయులు దోనేపాటి మౌర్యుడునీ అభినందించారు.




## ఘనంగా బాలల దినోత్సవం

మార్టూరు, మేజర్‌న్యూస్: శ్రీ శ్రీనివాస పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం బాలల దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నెహ్రూ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. బాల బాలికలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, వక్తృత్వం మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజేత విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస విద్యాసంస్థల అధినేత వీరగంధం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బాలల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం: ఆర్ఎం

## ఈతముక్కల జెడ్పీ స్కూల్ విద్యార్థులకు ఎస్బిఐ బృందం సైకిళ్ళు పంపిణీ



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: బాలల బంగారు భవిష్యత్తుకు మనందరం కలిసికట్టుగా కృషి చేద్దామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఈతముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని 20 మంది విద్యార్థులకు బ్యాంకు ఆధ్వర్యంలో సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు చెంచు పున్నయ్య అధ్యక్షత వహించారు. రీజనల్ ఆఫీస్ హెచ్.ఆర్.మేనేజర్ ఎ.ఎన్.వి.ఎస్ నళినీకాంత్, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు కె.రవికుమార్, వేదం రాజేష్‌బాబు, విశ్రాంత ఎస్బిఐ ఆఫీసర్ కె.జానకిరామయ్య, ఈతముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ చెంచు పున్నయ్య, ఎంఈఓ1 తులసి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్య ద్వారా ఏదైనా సాధించవచ్చు అన్నారు. నేటి బాలలందరూ ఉన్నత చదువులు చదివి అత్యున్నత స్థానాలకు ఎదగాలన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బేటీ బచావ్ కార్యక్రమం స్ఫూర్తితో తమ బ్యాంకు బాలికలకు సైకిళ్ళ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఒంగోలు రీజియన్ పరిధిలో ఈతముక్కల పాఠశాల విద్యార్థులకు 20 సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. బాలల దినోత్సవం రోజున ఎస్బిఐ ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. ఎస్బిఐ వ్యాపార కార్యకలాపాలతో పాటు సామాజిక బాధ్యతలో కూడా ముందు ఉండటం సంతోషమన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ద్వారా బాలిక విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. సైకిళ్ళు అందుకున్న బాలికలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇకపై పాఠశాలకు తాము చాలా సులభంగా రాగలమని దీనితో తమ చదువులపై మరింత శ్రద్ధ పెట్టడానికి అవకాశం కలుగుతుందన్నారు.

## కొమరోలులో ఘనంగా బాలల దినోత్సవం



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలలలో భారత మొదటి ప్రధాని పండిత జవహర్లాల్ నెహ్రూ జయంతి జాతీయ బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొమరోలు ఎస్వీఎస్ఆర్ఎం పాఠశాలలో ఎస్ఎల్వి ఎడ్యుకేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ రేవతిలు చాచా నెహ్రూ చిత్రపటానికి చిన్నారుల నడుమ పూలమాలవేసి బాలల దినోత్సవాన్ని వేడుకగా జరిపారు. ఈ సందర్భంగా కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-1 కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ భావి భారత పౌరులని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి -2 బి.వెంకటరత్నం మాట్లాడుతూ బాలల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించిందని, పాఠశాల సౌకర్యాలు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని, పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వివిధ రకాల పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూనియర్ కళాశాల అధ్యాపకులు అబ్బూరి అల్లూరయ్య అందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులందరినీ అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### 16న కనిగిరిలో మెగా జాబ్ మేళా

కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సర్వీస్ సహకారంతో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్‌లో ఈ నెల 16వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వెంటనే అపాయింట్‌మెంట్, జాయినింగ్ ఉంటుంద న్నారు. విద్యార్హతలు 10వ తరగతి, ఇంటర్,డిగ్రీ, బిటెక్ చదివిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. వివరాలకు8555046068,7660057161, 08402 -272727ఫోన్‌నంబర్లను సంప్రదించాలని సూచించారు.

### భవనాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అనధికా రికంగా మరియు అనుమతులకు భిన్నంగా నిర్మించిన భవనముల క్రమబద్ధీకరణకు పురపాలక& పట్టణాభి వృద్ధి శాఖ, జీవో ఎంఎస్ నెంబర్.225, తేది 12-11-25, బి.పి.ఎస్. ద్వారా ఉత్తర్వులు జారీ చేశారని, అందులో భాగంగా చీమకుర్తి పురపాలక సంఘ పరిధిలోని భావన యజమానులు, ప్రజలందరికీ పట్టణ పరిధిలో 1-1-1985 నుండి 31-8-2025 లోగా నిర్మించిన అధికార మరియు అనుమతులకు భిన్నంగా (సెట్ బాక్స్ డివియేషన్ యూసేజ్ డివియేషన్ మరియు అదనపు అంతస్తులు మొదలగునవి ) నిర్మించిన నిర్మాణాలను బి. పి. ఎస్., ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి 120 రోజులలోగా 11-3-2026 లోగా https://bps.ap. gov. In ఆన్లైన్ వెబ్ పోర్టల్ నందు లైసెన్స్ టెక్నికల్ పర్సన్ (ఇంజనీర్) ద్వారా దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు. వార్డు సచివాలయాలలో కానీ, కార్యాలయ పని వేళలో సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్ వై రామ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పండిట్ నెహ్రూ జయంతి



పంగులూరు, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి భారతదేశానికి బలమైన పునాది వేశారని, జవహర్లాల్ నెహ్రూ సిద్ధాంతాలు, దేశభక్తి మనందరికీ స్ఫూర్తి అని పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు అన్నారు. మండల కేంద్రం పంగులూరులో మాజీ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి వేడుకలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి అందరూ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయిని రామారావు ,సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు, ఎన్నారై డాక్టర్ చిలు కూరి నాగేశ్వరావు మాట్లాడుతూ బాలలంటే అమితమైన ప్రేమ ఉండే నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింద న్నారు. ఈ కార్యక్రమంలో రోటరీయన్స్ చిలుకూరి వీరరాఘవయ్య, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, షేక్ కాలేషావలి, కరణం హనుమంతరావు, గుర్రం ఆంజనేయులు,ఆర్వి సుబ్బారావు ,పోతిన ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు, పంగులూరు సొసైటీ అధ్యక్షులు చిలుకూరి కోటయ్య ,రిటైర్డ్ ఉపాధ్యాయులు పోతిన సుబ్బారావు పాల్గొన్నారు.

### అనధికారిక కట్టడాలు తొలగింపు



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరపాలక సంస్థ అనుమతి లేకుండా జరుగుతున్న అనధికారిక కట్టడాలను కార్పొరేషన్ ప్రణాళికా విభాగం సిబ్బంది శుక్రవారం తొలగిం చారు. స్థానిక వెంకటేశ్వరకాలనీలో అనుమతి లేకుండా నిర్మాణంలో ఉన్న నాలుగో అంతస్తును గుర్తించి దాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ జడ్ సుధాకర్, టిపిఒ కె బాబురావు, టిపిఎస్ షేక్ రసూల్, ప్రణాళికా విభాగం సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా అనధికార కట్టడాలను తొలగించే కార్యక్రమం జరుగుతోందన్నారు. అందులో భాగంగా గత నాలుగు రోజులుగా ఒంగోలు నగరంలోని పలు చోట్ల పలు కట్టడాలను తొలగిం చామని పేర్కొన్నారు. అనుమతి లేని కట్టడాల తొలగింపు కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. అనధికారిక లే అవుట్లు, ప్లాట్లు కూడా తొలగిస్తామని చెప్పారు. అనుమతులు లేని లే అవుట్లు, ప్లాట్ల యజమానులు లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం కింద క్రమ బద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



### ఘనంగా బాలికోన్నత పాఠశాల్లో బాలల దినోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు దేవరకొండ సరోజిని తెలియజేశారు. ముందుగా స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమ నాయకులు, ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మన దేశానికి చేసిన సేవ గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. చివరిగా విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు.

### ఘనంగా బాలల దినోత్సవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రం థాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా భారతదేశం మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారం రోజుల పాటు జరిగే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు కోరారు. అనంతరం పిల్లలకు స్నాక్స్ పంపిణీ చేశారు.

### పందిళ్ళపల్లి హైస్కూల్లో ఎన్‌సిసి స్వచ్ఛ ఆంధ్ర



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల 23 (ఏ)బెటాలియన్ ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపాల్ త్రిపాఠి ఆదేశాల మేరకు శుక్రవారం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి ఆఫీసర్ తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్‌సిసి క్యాడెట్స్ స్వచ్ఛంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాడెట్స్ పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక పందిళ్ళపల్లి వైద్యాధికారి ఆదిత్య క్యాడెట్స్‌కు పరిశుభ్రత - ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**
**CORRIGENDUM**

Date : 14.11.2025

In modification to Bid Submission Date of this office Tender Notice No. 1235/2026-26 to 1304/2025-26 Bid submission Download End Time for Tender Notice No. 1235/2025-26 to 1304/2025-26 was extended to 21-11-2025 @ 5.00 PM instead of 17-11-2025 @ 5.00 PM The other terms and conditions remains unaltered.

Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య
www.suryaa.com





## విశాఖలో సీఐఐ సదస్సులో ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్

చీరాల, మేజర్‌న్యూస్: శాఖపట్నంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 లో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రానికి, ముఖ్యంగా మన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గానికి నూతన పెట్టుబడులు, పరిశ్రమలను ఆకర్షించడం, తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఆయన ఈ సదస్సులో పలువురు జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలతో సమావేశం అయినట్లుగా ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు.



## సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలోని 18 మంది బాధితులకు రూ.7,22,450లు విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కులను శుక్రవారం సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.వి.శ్రీలత, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, టిడిపి నాయకులు మద్దిరాల సుబ్బారావు, మార్పుడి అంజయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మాలకొండయ్య

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయి పేట గ్రామ పంచాయితీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్దన్, వైస్ చైర్మన్ ఎంఆర్ఎఫ్ రమేష్, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు



బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: చిన్నారులందరికీ జాతీయ బాలల దినో త్సవ శుభాకాంక్షలు. కల్మషం లేని మన సులు చిన్నారులకే సొంతం. మంచి ఆలోచనలు పెంపొందేలా బాలల చు ట్టూ ఆరోగ్యకర వాతావరణం ఉండాలి. పాఠశాల స్థాయి నుంచి వారికి మనో వికాసం కలిగేలా స్వేచ్ఛా యుతమైన, ఆహ్లాదకర రమైన పరిస్థితులు తీసుకు రావాలి. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం తప్పనిసరి. మన దేశ సం స్కృతి సంప్రదాయాల విలువలు తెలియ చెప్పాలి. చిన్నా రులు అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు.





# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

- ప్రజా దర్బార్‌లో 153 వినతులు స్వీకరణ

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు .శుక్రవారం స్థానిక అమరావతి గ్రౌండ్ లో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ వినతులు, సమస్యలు ఎమ్మెల్యేకు నేరుగా అందజేశారు.ప్రజల నుండి మొత్తం 153 అర్జీలు స్వీకరించబడ్డాయి. వాటిలో పెన్షన్‌కు సంబంధించినవి, ఇళ్ల స్థలాలకు సంబంధించినవి, రెవిన్యూ, మరియు ఇతర సమస్యలకు సంబంధించినవి రావడం జరిగింది. స్వీకరించిన ప్రతి అర్జీని సంబంధిత



శాఖలకు పంపించడమే కాకుండా పిజిఆర్ఎస్‌లో నమోదు చేయించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యమిస్తూ వెంటనే స్పందించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. కనిగిరి ప్రజలకు చేరువలో సేవలు అందించేందుకు ప్రజా దర్బార్‌ను తరచుగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీవో శ్రీనివాసులు రెడ్డి ,విద్యుత్ శాఖ ఈఈ ఉమాకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విశ్వనాథ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, సానికొమ్ము తిరుపతిరెడ్డి, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, ఎంపీపీ డి.ప్రకాశం, సీఐలు షేక్ ఖాజావలి, మాకినేని శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. సమస్యల అర్జీలను ఆయా సంబంధిత శాఖలకు పంపి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రజా దర్బార్ లో మొత్తం 170 అర్జీలు వచ్చాయి.ఇంటి స్థలాలు కోసం 105 అర్జీలు, నూతన పింఛన్ల కోసం 45 అర్జీలు, 20 ఇతర సమస్యల అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం కూటమి నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీపీపీ (పీ-4) యూనిట్ కార్యాలయంలో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం శుక్రవారం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ నిర్వహించారు. ప్రజల వద్ద నుండి పిర్యాదులు,వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. సమస్యలు అర్జీలు విన్నవించుకోవడానికి వచ్చే వారి పట్ల అధికారులు చొరవ చూపి వారి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు, వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, ఎవరు కూడా సమస్య పరిష్కారం కాలేదని నా దృష్టికి రాకూడదని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. కార్యక్రమాలు మున్సిపల్ కమిషనర్ రఘునందన్ రెడ్డి తాసిల్దార్ షేక్ షలీమా సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలంటే దైవాలుగా భావించాలి : కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల : బాలల సంరక్షణ కేంద్రాలు నడిపే వారంతా దేశ సేవ చేయడానికి అమూల్యమైన అవకాశం దొరికినట్లుగా భావించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం నిర్వాహకులకు ఎఫ్ఆర్సి లైసెన్సులు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పిల్లలంటే దైవాలుగా భావించాలని కలెక్టర్ చెప్పారు. బాలలు ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు కల్పించాలన్నారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందన్నారు. జిల్లాలో 23 బాలల సంరక్షణ కేంద్రాలు ఉన్నాయన్నారు. జువెనైల్ జస్టిస్ చట్ట ప్రకారం 20 కేంద్రాలకు ఎఫ్ ఆర్ సి లైసెన్స్ లు మంజూరు చేశామన్నారు. నిబంధనలు అనుసరించి బాలల సంరక్షణ కేంద్రాలు సమర్థంగా నడపాలన్నారు.



సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందే పాక్షిక అనాథలు, అత్యంత నిరుపేదలను సంరక్షించడం, పోషించడం పవిత్రమైన బాధ్యతగా చూడాలన్నారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వాటిని కలెక్టరేట్ కు అనుసంధానించాలని, ఎప్పటికప్పుడు పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐసిపిఎస్ డిసిపిఓ పురుషోత్తం, ఆయా సంస్థల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ: ఎమ్మెల్యే

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అమృతలూరు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పి జి ఆర్ ఎస్)కార్యక్రమంలో మాజీ మంత్రి,వేమూరు నియోజకవర్గ శాసన సభ్యుడు నక్కా ఆనంద బాబు శుక్రవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ అర్జీలు,ఫిర్యాదులను స్వీకరించిన ఆనంద బాబు,వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అవసరమైన దిశానిర్దేశాలు చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో




అమృతలూరు మండలానికి చెందిన కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు,గ్రామ మరియు మండల స్థాయి ప్రజాప్రతినిధులు,సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## చీరాల వ్యవసాయ మార్కెట్‌లో సాధారణ సమావేశం

వేటపాలెం, మేజర్‌న్యూస్: బీచీరాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం సాధారణ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభను ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్ అధ్యక్షతన నిర్వహించారు. వైస్ చైర్మన్ ఎంఆర్ఎఫ్ రమేష్, కమిటీ సభ్యులు, మార్కెట్ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.సభలో మార్కెట్ అభివృద్ధి, రైతులకు అందించే సౌకర్యాలు, భవిష్యత్ ప్రణాళికలపై విస్తృతంగా చర్చ జరిగింది. మార్కెట్ అధికారులు రైతుల సమస్యలను గుర్తించి, మార్కెట్ సేవల నాణ్యతను మెరుగుపరచడానికి ప్రత్యేక పథకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు.





# తెదేపా బలోపేతానికి కృషి చేయాలి: పరిశీలకులు షమీంఖాన్

## కార్యకర్తలే పార్టీకి ఊపిరి

## కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

## ముప్పవరంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రతి కార్యకర్త ఒక సైనికునుల తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని అద్దంకి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ పరిశీల కులు పఠాన్ షమీంఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముప్పవరం గ్రామంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల, గ్రామ కమిటీలు, క్లస్టర్ ప్రతినిధులు ప్రమాణ స్వీకారం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రావూరి రమేష్ బాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలుగా గుంటుపల్లి రాధా రాణి, తెలుగు యువత అధ్యక్షులుగా జొన్నలగడ్డ బంగారురాజు, తెలుగు రైతు అధ్యక్షులుగా గుదిబండ్ల చిన్నఆదిరెడ్డి, బీసీసెల్ అధ్యక్షులుగా సుబ్బయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అద్దేపల్లి యోహన్, ఆయా కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిలా అందరూ పని చేయాలని, రానున్న స్థానిక ఎన్నికలలో విజయదుందుభి మోగించేలా పనిచేయా లని మండల అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తామని, పార్టీని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని నూతనంగా ఎన్నికైన నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయ కులు, మాజీ డైరీచైర్మన్ బాలిన రామసుబ్బారావు, కుక్క పల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేకర్, చింతల సహదేవుడు, ముప్పవరం, కొంద మంజులూరు, కోటపాడు, తూర్పు కొప్పెరపాడు సొసైటీల అధ్య క్షులు అల్లమనేని బ్రహ్మానందస్వామి, బత్తుల వెంక ట్రావు, రావుల సింగరకొండ, గొల్లపూడి ఆంజనే యులు, పోనాటి రామాంజనేయులు, వెనుకపాటి శ్రీనివాసరావు, గొట్టిపాటి కాజాస్వామి, నార్ని శ్రీని వాస్‌రావు, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, కోమటి ప్రసాద్, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న చంద్రబాబు

## బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థుల భవిష్యత్తుకు రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బంగారు బాట వేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ శు భాకాంక్షలును డాక్టర్ లక్ష్మి తెలిపారు. రేపటి తరాన్ని అన్నివిధాలా శక్తివంతంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దడం కోసం,వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని,బాలలకు చదువు చెప్పిస్తే అది వారి పరిపూర్ణ వికాసానికి దోహదం చేస్తుందని డాక్టర్ లక్ష్మీ అన్నారు. అందుకే తల్లికి వందనం పథకం ద్వారా పిల్లలందర్నీ బడికి పంపించేలా ప్రోత్సహిస్తున్నామని, మధ్యాహ్న భోజన పథకంలో సైతం పిల్లలకు ఇష్టమైన మెనూ ఉండేలా చూస్తున్నామని, అలాగే పిల్లల పథకాలకు స్ఫూర్తి ప్రదాతల పేర్లు పెట్టామని ప్రభుత్వ ఆశయాన్ని అర్థం చేసుకుని బాలలందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షిస్తూ మరోసారి చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలును డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# సియం రిలీఫ్ ఫండ్ పేదప్రజలకు వరం

## టిడిపి నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహయనిధి పేదప్రజల ఆరోగ్య సంరక్షణకు వరంలాంటిదని మండల టిడిపి నాయకులు అన్నారు.శుక్రవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి చెందిన గుండాల నారాయణమ్మకు శస్త్రచికిత్సల నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె తరపున స్నేహితురాలుకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదప్రజలకు ఆరోగ్యకరంగా ఉండాలని ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డ్ ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ప్రతిఒక్కరికి ఆర్థిక చేయూత ఇవ్వాలని సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయిస్తున్నారని ప్రజాసంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పిఏసీఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు ఏ.రామకృష్ణంరాజు, ఆర్.కె.వలి, బత్తుల వెంకటాద్రి, వి.వెంకటనారాయణ, చంద్రశేఖర్, ఇండ్ల శ్రీను, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ వదిలి పుస్తకాలతో సహవాసం చేయాలి

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : మేధో వికాసానికి పుస్తక పఠనమే ఉత్తమ మార్గమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. అందుకే విద్యార్థులు అందరూ సెల్ఫోన్ వదిలి పుస్తకంతో సహవాసం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఒంగోలులోని జిల్లా గ్రంథాలయంలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలిసి ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి, అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి కూడా వారు పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడాన్ని చిన్ననాటి నుంచే ఒక అలవాటుగా మార్చుకోవా లని విద్యార్థులకు సూచిం చారు. ఈ దిశగానే గ్రంథాలయాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. విజ్ఞాన సమాజ ఆవిష్కరణ కోసం గ్రంథాలయాలను జ్ఞాన సముపార్జన కేంద్రాలుగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శివారెడ్డి, కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామంలో అయ్యప్పస్వామి మహాపడి పూజ గురువారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వ హించారు. కోవిలంపాడు గ్రామప్రముఖులు గోను రాజశేఖరరెడ్డి, వెంకటనారాయణమ్మ దంపతులు కుమారులు కుటుంబసభ్యులు ఉభయదాతలుగా హరిహరసుత అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరటిబోదెల మండపాలు తయారుచేసి పూలతో అలంకరించారు. అనంతరం గణేష్, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి, పార్వతి పరమే శ్వరులు, వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను అరటి బోదెల మండపంలో ప్రతిష్టించి అనంతరం అర్చకులు కలశప్రతిష్ట, గణపతి సుబ్రహ్మణ్యస్వామి అయ్యప్ప స్వామి ఇతర దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ముందుగా గురుస్వాములు నాగులుస్వామి లక్ష్మణస్వామి, రామిరెడ్డి అయ్యప్పస్వామికి ఉభయ దాతలు రాజశేఖరరెడ్డి దంపతులు కుమారులు పంచా మృత అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ చేసి మహాపడి వెలిగించి కర్పూ రహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పీఠం ఆవరణ మాలధారణ స్వాముల భజనలు పాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మాల ధారణ స్వాములు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ చట్టాలపై మెరుగైన అవగాహన పెంచుకోవాలి

## – అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిల్లల రక్షణ కోసం రూపొందించిన చట్టా లపై పోలీస్ అధికారులు మెరుగైన అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సూచిం చారు. బాల్య న్యాయ చట్టం -2025, పోక్సో చట్టం, పిల్లలకు సంబంధించిన ఇతర చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు, పిల్లలతో వ్యవహరించే బాలల సంక్షేమ పోలీస్ అధికారులు, మహిళా సహాయక కేంద్రం సిబ్బంది, శక్తి టీమ్స్, జిల్లా ఏహెచ్‌టియు బృందం కోసం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడారు. పోక్సో చట్టం, జువెనైల్ జస్టిస్ యాక్ట్-2015, బాల్య వివాహాల నిర్మూలన, బాలల సంరక్షణ వంటి కీలక చట్టాలపై పోలీస్ సిబ్బంది మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఈ చట్టాల ప్రకారం పాటించాల్సిన నియమాలను తెలుసుకోవడం, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రెస్పాన్స్ టైమ్ అత్యంత కీలకమన్నారు. బాధితులకు అండగా నిలిచి, సమాజం గుర్తుంచుకునే విధంగా విధులు నిర్వర్తించాలని పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో వుమన్ చైల్డ్ డిపార్ట్మెంట్ పిడి యస్.సువర్ణ, డిసిపివో పి.ఇవాజింలెన్, పి.దినేష్, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి. రమణ కుమార్, ఇన్స్పెక్టర్ యు.సుధాకర్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలల దినోత్సవంను పరిష్కరించుకొని పోలీస్ శాఖ స్వీట్స్, ఫ్రూట్స్ పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం వేడుకల్లో భాగంగా సంతనూతలపాడులో శుక్రవారం సాయంత్రం ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్ బాబు, సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు, ట్రైని సబ్ ఇన్స్పెక్టర్ గౌరీ ప్రియ, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు, చిన్నారులకు ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. సంతనూతలపాడు లోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్టి వర్గానికి చెందిన చిన్నారులు, విద్యార్థులకు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని దేశ్ అభ్యున్నతకు పాటుపడిన నేతలను ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబులు ఈ సందర్భంగా కోరారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో లక్ష దీపోత్సవం



పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పంగులూరులోని బీసీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ గోవిందాంబికా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కార్తీక శుక్రవారం సందర్భంగా లక్ష దీపోత్సవం నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దేవాలయాన్ని మొత్తం దీపాలతో అలంకరించారు. కార్తీక దీపాలతో ఆలయాన్ని మొత్తాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవస్థాన అర్చకులు మురికిపూడి ఓంకార శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అమ్మవారికి పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మయ్య ,శ్రీనివాసరావు, తిరుపతయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నాదెళ్ల సుబ్రహ్మణ్యం మృతికి నివాళులర్పించిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ మాజి ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణం నందు ప్రముఖ పారిశ్రామికవేత్త నాదెళ్ల సుబ్రహ్మణ్యం మృతి చెందగా విషయం తెలుసుకున్న ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు వైఎస్ఆర్ సీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి. సుబ్రహ్మణ్యం పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జింకీ వెంకటరెడ్డి తో పాటు పాల్గొన్నారు.

## సింగన్నపాలెం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సింగన్నపాలెం సర్పంచ్ చెక్ పవర్‌ను అధికారులు రద్దు చేశారు. సింగన్న పాలెం సర్పంచ్ 15 ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం చేశారని గతంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేసి 15వ ఆర్థిక సంఘానికి సంఘం నిధులు 3.98 లక్షలు సర్పంచ్ దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు ఆ నివేదికను జిల్లా అధికారులకు అందజేశారు. దీంతో సర్పంచి చెక్ పవర్‌ను రద్దు చేశారు.

# ప్రజల సమస్యలపై ప్రజా దర్బార్: ప్రజల నుంచి అర్జీల స్వీకరణ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కార్యక్రమంలో పాల్గొని అర్జీలను స్వీకరించారు.ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలు, పౌర సేవలు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఇబ్బందులు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ అభ్యర్థనలు సమర్పించారు.సమస్యలపై స్పందించిన ఎరిక్షన్ బాబు వెంటనే అధికారులకు ఫోన్ చేసి ప్రజల సమస్యలను తీర్చాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, ఎంపీడీఓ శ్రీనివాస రావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డితో పాటు కూటమి



నాయకులు పాల్గొని ప్రజల సమస్యలను పరిశీలించారు.స్థానిక నియోజకవర్గం లో ప్రజా దర్బార్ చురుగ్గా సాగడంతో ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

# రాష్ట్రం వైపు దిగ్గజ సంస్థల చూపు






**మొదటి పేజీ తరువాయి** బయోఫ్యూయల్స్, పంప్డ్ హైడ్రా స్టోరేజ్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం, అగ్రివోల్టాయిక్స్ మరియు పునరుత్పాదక ఇంధన తయారీ వంటి ఆధునిక రంగాలలోనే ఎక్కువగా పెట్టుబడులు వచ్చినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. దేశ విదేశాలకు సంబంధించిన పలు ప్రముఖ దిగ్గజ సంస్థలు ఈ పెట్టుబడుల్లో భాగమయ్యాయని ఆయన హర్షం చేశారు. దేశ పునరుత్పాదక ఇంధన రంగంలో గేమ్ ఛేంజర్‌గా మారిన ఏపి ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ – 2024 ద్వారానే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్రంపై పెట్టుబడిదారులకు మరింత విశ్వాసం పెరిగిందని తెలిపారు. దీంతో



దేశంలోనే వేగంగా విస్తరిస్తున్న గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ కు ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా మారుతుందని మరోసారి మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–2047 రోడ్ మ్యాప్‌ను భారతదేశ నెట్ జీరో లక్ష్యాలతో అనుసంధానిస్తూ, గ్రీన్ హైడ్రో జన్‌ను రాష్ట్ర భవిష్యత్ ఇంధన లక్ష్యాలలో కీలక భాగంగా తీసుకుంటున్నామని తెలిపారు. 'గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ – అమరావతి'తో ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచ స్థాయిలో క్లీన్ ఎనర్జీ కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నెడ్ క్యాప్ ఎండి ఎం.కమలాకర్ బాబు ఇంధన శాఖ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యుత్ విజిలెన్స్‌లో దాడి రూ. 1,54,500లు రికవరీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.హైమావతి కనిగిరి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఉమాకాంత్ ఆధ్వర్యంలో 27 బృందాలు 1199 సర్వీసులను తనిఖీ నిర్వహించారు. 13 సర్వీసుల నుంచి 1,54,500 అపరాధ రుసుం వసూలు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమాకాంత్ తెలిపారు. వీటిల్లో అదనపులోడు వాడుతున్న ఎనిమిది మంది నుంచి 1,50,000 ఐదు సర్వీసుల్లో విద్యుత్ చోర్యం గుర్తించి 4500 జరిమాన విధించారు. ఎక్కడైనా విద్యుత్ చోర్యం జరిగితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కనిగిరి ఏడి సునీల్, కనిగిరి ఏడి కృష్ణారెడ్డి, హనుమంతునిపాడు ఏఈ మణికంఠ, డివిజన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 58వ గ్రంథాల వారోత్సవాలు ప్రారంభం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లిలో శుక్రవారం గ్రంథాలయ పాలకురాలు లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు భారతరత్న తొలి ప్రధాని నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని గ్రంథాలయ పాలకురాలు విద్యార్థులకు నేటి బారులే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకర్షించారు.

## పైడిపాడులో కొత్త పనులపై గ్రామ సభలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2026–27 సంవత్సరానికి సంబంధించి కొత్త పనులు గుర్తించడంపై గ్రామాలలో గ్రామసభలు ప్రారంభిస్తున్నట్టు ఎనర్జీఎస్ ఏపీవో జోష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పైడిపాడు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరి అధ్యక్షతన చేపట్టారు. చేసే పని గ్రామానికి అభివృద్ధికి తోడ్పడే విధముగా పనులు గుర్తించాలని గ్రామ సర్పంచ్ ఏపీవోకు తెలిపారు.

## మైనారిటీలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం

### చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపిన రసూల్



పొదిలి, మేజర్‌న్యూస్: మైనార్టీలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం ఉందని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్‌మొహమ్మద్ అన్నారు. నవంబర్ 11వ తేదీన మౌలానా అబుల్ కలాం జయంతి పురస్కరించుకొని మైనార్టీ సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం మైనారిటీలకు ఇమామ్ మరియు మౌజన్లకు కూటమి ప్రభుత్వం గౌరవ వేతనాల కోసం రూ. 90 కొట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చి మైనారిటీల పక్షపాతి అని నిరూపించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ బాబు లకు మైనారిటీల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధులు విడుదల కావడానికి కృషి చేసి రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఫారుక్, రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఎంఏ షరీఫ్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చేర్మెన్ అజీజ్ ,మైనారిటీ కార్పొరేషన్ చేర్మెన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ,హజ్ కమిటీ చేర్మెన్ హసన్ భాషా లకు రసూల్ మహమ్మద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పరిమితికి మించి ఆటోలో ప్రయాణించవద్దు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి టూ కంభం రోడ్డులో వాహనాలను ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుట వలన ప్రమాదాలు గురవుతున్నాయని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు పొంది హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం డ్రింకింగ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ఈ చలానా రాశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రయాణికులు, వాహనదారులు పాల్గొన్నారు.

# ఆలిండియా పోలీస్ జూడో పోటీల్లో కానిస్టేబుల్‌కు గోల్డ్‌మెడల్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయిలో సత్తా చాటిన బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ కానిస్టేబుల్ వీరంకి నరేంద్రను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అభినందించారు. 2025 అక్టోబర్ 8 నుండి 16వ తేది వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్ పట్టణంలో షేర్-ఏ-కాశ్మీరీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2025లో పెన్‌కాక్ సిలాట్ విభాగంలో వీరంకి నరేంద్ర సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించాడు. అతడు స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి మెడల్ తో సత్కరించారు. జాతీయ స్థాయిలో జిల్లా పోలీస్ ఖ్యాతిని ఇనుమడింపజేస్తూ 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2025లో పెన్‌కాక్ సిలాట్



విభాగంలో గోల్డ్ మెడల్‌ను సాధించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. గతంలో 2018, 2024, 2025ల్లో జాతీయ స్థాయిలో జరిగిన పలు క్రీడా పోటీలలో పాల్గొని పెన్‌కాక్ సిలాట్ విభాగంలో మెడల్స్ సాధించాడన్నారు. 2025 మేలో జరిగిన 13వ జాతీయ స్థాయి పెన్‌కాక్ సిలాట్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం, 2024లో జరిగిన సెకండ్ ఆల్ ఇండియా పెన్‌కాక్ సిలాట్ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం, 2018లో 3వ ఆల్ ఇండియా పోలీస్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించాడని తెలిపారు. రాబోయే రోజులలో మంచి తర్ఫీదు పొంది అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు. బాపట్ల జిల్లా పోలీస్ విభాగంలో క్రీడల పట్ల మక్కువ ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాక మానసిక ప్రశాంతతకు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. క్రీడల వలన ఒత్తిడిని సునాయాసంగా అధిగమించవచ్చునని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు.



## జడ్పీ పాఠశాలలో డయాబెటిస్ దినోత్సవం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం చక్రాయపాలెం జడ్పీ పాఠశాలలో డయాబెటిస్ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మోదేపల్లి పిహెచ్సి డాక్టర్లు జగదీష్, శ్రీ హర్ష విద్యార్థులకు డయాబెటిస్ రావడానికి గల కారణాలను, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. మనిషి ఆరోగ్యం గా ఉండాలంటే శారీరక వ్యాయామం తప్పనిసరి అని తెలియజేశారు. సంతులిత పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. శారీరక పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ముఖ్యమన్నారు. కూల్ డ్రింక్ తాగడం వల్ల వచ్చే నష్టాలు తెలియజేశారు. కార్యక్రమానికి ముందుగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి 2 కెవి శ్రీనివాసరావు, సిహెచ్ఓ పద్మ, ఏఎన్ఎం శివ పార్వతి, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మార్మోగిన అయ్యప్ప శరణుఘోష

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని శ్రీ విజయ ఆంజనేయ స్వామి దేవస్థానం అయ్యప్ప శరణు వస్తూ మారు మోగింది విజయాంజనేయ అయ్యప్ప భక్త బృందం గురువారం అయ్యప్ప భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురుస్వామి పొట్టి శ్రీనివాస రావుస్వామి వారి విగ్రహానికి పంచామృతాభిషే కాలు కలశ పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి మాల ధరించిన



స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాము లకు వచ్చిన భక్తులకు విజయ ఆంజనేయ అయ్యప్పభక్త బృందం తీర్థప్రసాదాలు అందించి బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## మౌంట్ ఫోర్ట్ పాఠశాలలో బాలల దినోత్సవం





రేపల్లె, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం అంటే భారత తొలి ప్రధాని పండి ట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజున ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించుకోవడం మన దేశ ప్రధాన పిల్లల పండుగ అని మౌంట్ ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ వేషధారణ అందరినీ ఆనందపరిచాయి. దానితోపాటు పిల్లల పండుగ కనుక ఉపాధ్యాయులు వివిధ వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులను ఆనందపరిచారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన హాస్యాస్పదమైన నాటికలు, వివిధ కార్యక్రమాలు పిల్లలను ఎంతో ఆనందింపజేశాయి. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు విద్యార్థులందరూ ఎప్పుడు సంతోషంగా నవ్వుతూ ఉండాలని వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు విద్యార్థులు అందరికీ సామూహిక విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ భోజన కార్యక్రమంలో విద్యార్థులందరూ ఒకరినొకరు సంతోషంగా కలుసుకొని భోజన విందును ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## రాతి ముఖమండప నిర్మాణానికి రూ.1,01,116 విరాళం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయం స్వామి దేవస్థానం నందు రాతి ముఖ మండపం కట్టబడి గాను విరాళంగా 1,01,116 రూపాయలను అద్దంకి పట్టణం కాకాని పాలెం కు చెందిన మానికొండ నాగరాజు శారద దంపతుల అందజేశారు. సింగరకొండ దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చుండూరి మురళి సుధాకర్ రావు మరియు అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మా నాయుడు కు అందించారు. కార్యక్రమంలో సభ్యులు పద్మజ మరియు మానికొండ నాగేశ్వరరావు ,ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. వీరిని ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదములు, స్వామివారి ఫోటో ఇచ్చి ఆశీర్వదించారు.



## ఘనంగా బాలల దినోత్సవం




కనిగిరి, మేజర్‌న్యూస్: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలను కనిగిరి గ్రంథాలయం నందు గ్రంథ పాలకుడు అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి ఎమ్మార్వో ఎన్.జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నెహ్రూ జయంతి బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పండిట్ జవహర్లాల్ నెహ్రూ మన మొట్టమొదటి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి భారతదేశంలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాంస్కృ తిక విభాగ అధ్యక్షుడు షేక్ గయాజ్ బాషా, ప్రభుత్వ వైద్య శాల అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఖాజా రెహ్మాన్, టీడీపీ నాయకులు రీట ఫయాజ్, మస్తాన్ బాబు, అఖిల్ షరీఫ్, వలి, బడేభాయ్, ఖాదర్ ఖాన్, ఉపాధ్యా యిని, ఉపా ధ్యా యులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించడం బరువు కాదు బాధ్యత: ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించడం బాధ్యతగా అనుకొని ప్రయాణం చేయాలని ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. సూర్యలంక రోడ్ లోని ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలతో డీఎస్పీ రామాంజనేయులు నేతృత్వంలో హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులకు అవగాహన కల్పించి హెల్మెట్ అక్కడే కొనుగోలు చేయించి హెల్మెట్ పెట్టుకోవడం వల్ల ఉపయోగాలను వాహనదారులకు వివరించారు. ద్విచక్ర వాహనపై అటుగా వెళుతున్న ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ పోలీస్ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ ప్రస్న



ఇచ్చాయి హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వలన కలిగే అనర్ధాలు కుటుంబం అనాథలుగా మారుతారని, మనకోసం మన జీవితం కోసం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

## చరిత్ర సృష్టించిన ఎన్‌డిఎ కూటమి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బీహార్ ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి ఘనవిజయం సాధించడాన్ని గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ హర్షం వ్యక్తం చేస్తూ గిద్దలూరు రైల్వే స్టేషన్ ఆవరణంలో అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, సీనియర్ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, మాజీ జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్ల, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, బిజెపి టౌన్ వైస్ ప్రెసిడెంట్, మాజీ జిల్లా కార్యదర్శి ముప్పూరి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు శివ పురం రవి కుమార్, దూదేకుల మహేష్, కొప్పుల నర్సింహులు, వర ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: ఎస్పీ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్లూరు పోలీస్ స్టేషన్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్‌ల నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డ్‌లను పరిశీలించి, నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది బాధితులకు సత్వర న్యాయం అందించలేమని ఆయన తెలిపారు. తాళ్లూరు పోలీస్ స్టేషన్



పరిసరాలు పరిశుభ్రతగా ఉన్నాయి అని ఎస్పై మల్లికార్జునరావుని అభినందించారు. డీఎస్పీ లక్ష్మీనారాయణ సిఐ రామారావు, ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

నగరం, మేజర్ న్యూస్: గ్రంథాలయాల్లో లభ్యమయ్యే పుస్తకాలు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ప్రాథమిక విద్యా స్థాయిలోనే పుస్తక పఠనం ద్వారా బలమైన పునాదులు వేయవచ్చని మంత్రిపాలెం సర్పంచ్ ఎం. ప్రమీలాదేవి అన్నారు. తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి జొన్నా బ్రహ్మేంద్ర, నీటి సంఘ అధ్యక్షుడు రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెదేపాతోనే అభివృద్ధి, సంక్షేమం: ఎమ్మెల్యే ఏలూరి

## ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన కొలలపూడి నేతలు

## వైకాపా నుంచి తెదేపాలోకి పది కుటుంబాలు




పర్చూరు, మేజర్‌న్యూస్: మార్టూరు మండలం కొలలపూడి గ్రామానికి చెందిన వైసీపీ కీలక నేతలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరే విధంగా కొలలపూడికి చెందిన 10 కుటుంబాలు కండువా కప్పుకుని టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవకు, గ్రామాభివృద్ధికి టిడిపి ప్రభుత్వమే విశ్వసనీయ వేదిక అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై నమ్మకంతో పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, గ్రామాభివృద్ధికి సమష్టిగా పనిచేస్తామని నూతనంగా చేరిన నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో వైసిపి కీలక నేతలు తాత శ్రీనివాసరావు, తాళ్లూరి సాంబశివరావు, తాత సాంబశివరావు, కుంచపు నరేష్, కుంచపు వీరాంజనేయులు కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు తాటి నాగార్జున, సర్పంచ్ సతీష్, సీనియర్ నాయకులు కందిమల్ల కొండలు తదితరులు ఉన్నారు.

# బాల్యం నుంచే క్రీడల్లో పాల్గొనాలి: డిఎస్పీ శ్రీనివాసరావు

## నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా క్రీడా పోటీలు, విజేతలకు బహుమతులు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాల్యం నుండే క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఉత్సాహంగా ఆటల్లో పాల్గొనాలని ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నగర పరిధిలోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో గత ఐదు రోజులుగా వివిధ క్రీడా పోటీలు జరుగుతున్నాయి. చివరిరోజు శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ప్రాంతీయ పోలీస్ అధికారి డి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎన్‌సిసి విద్యార్థులు, ఇతర విద్యార్థులు మార్చ్ పాస్ట్ నిర్వహించారు. క్రీడా జ్యోతిని వెలిగించి ఉత్సాహపూర్వకంగా శోభాయాత్ర నిర్వహించారు. క్రీడోత్సవాన్ని ప్రారంభించిన గుర్తుగా బుడగలు, పావురాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చాలా పాఠశాలల్లో క్రీడలు సరిగా నిర్వహించడం లేదని, ఈ విషయంలో నెక్స్ట్ జెన్ స్కూల్ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బాలలు, యువత సోషల్ మీడియాకు అలవాటు పడి సరి అయిన వ్యాయామం లేక, సరి అయిన ఎదుగుదల లేక, సతమతమవుతున్నారని, అందువల్ల అందరూ చక్కగా ఆట పాటలలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. తరువాత విద్యార్థులకు వివిధ క్రీడలు నిర్వహించారు. అదే విధంగా రింగ్‌డాన్స్, స్కేటింగ్, కరాటే, ఏరోబిక్స్, శరీడాన్స్ వంటి వివిధ అంశాలు ప్రదర్శించారు. విద్యార్థులు గుర్రాల మీద ప్రదర్శించిన అశ్వవిన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గత ఐదు రోజుల నుండి వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు స్వర్ణ, రజత, కాంస్య పతకములు, జ్ఞాపికలు అందజేశారు. స్కూల్ డైరెక్టర్లు డా కె.మురళీధర్ రెడ్డి, కె.అరవింద, ప్రిన్సిపాల్ డా. ఆర్.ఎల్.వి.రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రాలకు అన్ని హంగులు



**మొదటి పేజీ తరువాయి** గౌరవ రమేష్‌బాబు, సీనియర్ న్యాయవాదులు బండారుపల్లి హేమంత్ కుమార్, కర్నేటి రవి, పుల్లయ్య నాయుడు, టి.జె.సాయిబాబు, జి.స్నేహ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం చీరాల సముద్రతీర ప్రాంతాల్లో పర్యటించారు. తీరా ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల కోసం ప్రభుత్వ నిర్మిస్తున్న స్నానపు గదులను, వాష్ రూమ్స్ నిర్మాణానికి వేటపాలెం మండలం రామాపురం సముద్రతీరం వద్ద శంకుస్థాపన చేశారు. అనంతరం వాడరేవు నుండి పొట్టిసుబ్బయ్యపాలెం వరకు త్వరలో నూతనంగా నిర్మించనున్న ఫోర్ వే రోడ్డు రహదారి పనులను ఎమ్మెల్యే కొండయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో చీరాల సముద్రతీరా ప్రాంతం ఘోరంగా దెబ్బ తిన్నదని ఇప్పటికే కేంద్ర బృందంపర్యటించి నష్టాన్ని అంచనా వేసి నివేదికను తయారుచేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయడం జరిగిందన్నారు. గవినివారిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. నూతన బ్యాంక్ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో జనరల్ మేనేజర్ భాస్కరరావు, రీజినల్ హెడ్ డిజీఎం ఒంగోలు రవికుమార్, రీజినల్ హెడ్ రామలింగేశ్వర రావు శ్రీనివాసరావు, రాగాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ పలు కార్యక్రమాలలో మున్సిపల్ మించాల సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, కూటమి నాయకులు పిక్కి నారాయణ, మల్లి రామకృష్ణ, దోగిపర్తి బాలకృష్ణ, కీర్తి పూర్ణ, గంజి పురుషోత్తం, నక్కల వెంకటేశ్వర్లు, కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.






# విద్యుత్తు ఉద్యోగులకు అండగా ఉంటా

## మొంథా తుపాను సమయంలో విద్యుత్ సేవలు భేష్

## ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యుత్ ఉద్యోగులకు తాను అండగా ఉంటానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 ప్రాంతీయ సర్వసభ్య సమావేశం నగరంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఒడా చైర్మన్ షేక్ రియాజ్‌లు విచ్చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా విద్యుత్తును అందిస్తూ సేవలందించారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద అవార్డు తీసుకున్నామంటే సమిష్టి కృషితోనే తీసుకున్నామని గుర్తు చేశారు. నగరం రూపురేఖలను అతి త్వరలోనే మార్పు చెందుతాయన్నారు. ప్రజలు విశ్వాసంతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారి మాటలు ఓమ్ము చేయకుండా నిరంతరం ప్రజా సమస్యలపై, అభివృద్ధిపై పని చేస్తారని హామీ ఇచ్చారు. ఉద్యోగస్తులకు ఎప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. యూనియన్ ఏర్పాటై 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యూనియన్ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం దామచర్ల, షేక్ రియాజ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సూపరింటెంట్ ఆఫ్ ఇంజినీర్ కట్ట వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు, జనసేన నాయకులు కంది రవిశంకర్, ఏఎంసీ చైర్మన్ రాచగొర్ల వెంకట్రావు, వైఎస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్, రీజినల్ కోశాధికారి కే రవిశంకర్, లక్ష్మీనారాయణ గడ్డం శ్రీనివాసరావు, కె. రవి విద్యుత్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏపి అభివృద్ధిపై ప్రపంచ దేశాలు దృష్టి

## పెట్టుబడులకు గమ్యస్థానం ఏపీని నిలిపిన సీఎం చంద్రబాబు

## ఏపి దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సిఐఐ సమ్మిట్: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పెట్టుబడిదారులను తరిమేసి చరిత్రలో జగన్పెట్టడానికి వచ్చిన పెట్టుబడిదారులను తరిమేసి చరిత్రలో జగన్ చరిత్రలో హీనుడుగా మిగిలారని దర్శి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్‌గా మార్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంత వ్యూహాత్మకంగా శ్రమిస్తున్నారో నిరూపణగా సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలవనుందని అన్నారు. ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడటం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ పై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందని చెప్పారు. పెట్టుబడులకు మరోసారి ఏపీని గమ్యస్థానంగా చంద్రబాబు నిలపుతారని అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 17 నెలల్లోనే రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. చంద్రబాబు, లోకేష్ కృషితో ఇప్పటివరకు రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పించాలనే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు, గ్లోబల్ రోడ్ షోలు, పెట్టుబడిదారులతో ప్రత్యక్ష చర్చలు నిర్వహిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. యువతకు అవకాశాలే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం అన్నారు. 2014–19లో కూడా ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చిన నాయకుడు చంద్రబాబేనని అధికార రికార్డులే చెబుతున్నాయనీ, అలాగే 2014–19 మధ్య రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీని ద్వారా 5.13 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని నాటి పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో సాక్షిగా సమాధానం ఇచ్చారని డాక్టర్ లక్ష్మి గుర్తు చేసారు. 2019–24 మధ్య జగన్ రెడ్డి పాలనలో పెట్టుబడులు రాష్ట్రాన్ని పూర్తిగా వదిలి వెళ్లాయనీ, పరిశ్రమలకు వేధింపులు, అనిశ్చితి, పన్నుల హింస, రాజకీయ జోక్యాల వల్ల రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రం నుంచి పారిపోయాయని అన్నారు. పెట్టుబడులు ఆగిపోవడంతో రాష్ట్ర నిరుద్యోగిత రేటు 24శాతంకి పెరిగిపోయిందని, ఉద్యోగాలు దొరకక రాష్ట్రంలో 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న దారుణ పరిస్థితి వైసీపీ పాలనలో నెలకొందనీ అన్నారు. జాకీ, కియా అనుబంధ యూనిట్లు, బీఆర్ షెట్టి గ్రూప్, సింగపూర్ స్టార్టప్స్ వంటి ఎన్నో కంపెనీలను పెట్టుబడులు పెట్టనీయకుండా అడ్డుకున్నారని. జగన్ పాలన పెట్టుబడులను తరిమేసే పాలనగా చరిత్రలో చరిత్రహీనుడిగా నిలిచిపోయారని డాక్టర్ లక్ష్మి అన్నారు.





# కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత

**మొదటి పేజీ తరువాయి** విమర్శలను తిప్పికొడుతూ గ్రామ స్థాయిలో టిడిపిని పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే రాజకీయంగా తగిన గుర్తింపు వస్తుందని మరో సారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఏఎంసి చైర్మన్ వెంకట్రావు, పార్టీ సీనియర్ నాయకులు, టిడిపి మండల, నగర అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్మృతి వనాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలి

సూర్య ప్రతినిధి బాపట్ల

వైయస్ జగన్ పై కోపంతో అంబేద్కర్ విగ్రహాన్ని కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బాపట్ల కలెక్టరేట్ కు వచ్చిన నీలం నాగేంద్రరావు విలేకరులతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం చారిత్రాత్మక పిడబ్ల్యుడి గ్రౌండ్ లోని 18.81 ఎకరాల్లో సామాజిక న్యాయ విగ్రహం పేరుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ 18.81 ఎకరాలలో 1125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, 2. కాల చక్ర మహా మండపం 3. అంబేద్కర్ చైతన్య ద్రావిడ మండలం, శాంతి మండలం (ఎస్ఎఫ్) 4. విహార మినీ థియేటర్ 5. కన్వెన్షన్ సెంటర్ 6. ఫుడ్ కోర్ట్ 7. జ్ఞాన నడప 8. చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఏపీఐఐసీ ఆధ్వర్యంలో, హైదరాబాద్ కెపిసి ప్రాజెక్ట్ వారికి నిర్మాణ పనులు అప్పగించారన్నారు. దీనికి డిజైన్ వర్క్ నోయిడా కన్సలైట్స్ తో



చేయించారని, థర్డ్ పార్టీ గా విఆర్ సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణ పర్యవేక్షణ చేసిందన్నారు. నిర్మాణాలకు రెండు దశల్లో 404.35 కోట్ల రూపాయలు కేటాయించి, 394.35 కోట్ల రూపాయలు విడుదల చేశారన్నారు. 2021 జనవరిలో అగ్రిమెంట్ చేసిన ఈ ప్రాజెక్ట్ 2025 మార్చి తో పూర్తి కావాలన్నారు. ఇంకా 32.15 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. స్మృతి వనం ఎంట్రన్స్ ఫీజు మొదట 5 రూపాయలుగా నిర్ణయించారని, ఇప్పుడు పర్యాటకులు స్మృతి వనంలోకి వెళ్లేందుకు వెనకాడుతున్నారన్నారు. అంబేద్కర్ స్మృతి వనంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ లోపం కారణంగా, పర్యాటకులు రావడం లేదన్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర పూసలు పిన్నిసులు అమ్మిస్తూ, అంబేద్కర్ విగ్రహ ప్రాముఖ్యతను అవమానిస్తున్నారు. జగన్ సొంత డబ్బులతో అంబేద్కర్ విగ్రహం కట్టలేదని, అంబేద్కర్ స్మృతి వనం నిర్వహణకు తాము చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సొంత డబ్బులు అడగటం లేదన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ నిధులనుంచి, స్మృతి వనం నిర్వహణ చేపట్టాలన్నారు. స్మృతి వనం లో పనిచేసే కార్మికులకు నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అంబేద్కర్ స్మృతి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనే ఉండాలని, స్మృతి వనాన్ని ప్రభుత్వ నిధులతో పర్యాటక కేంద్ర ంగా మార్చాలని నాగేంద్ర కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగేంద్ర వెంట దళిత నాయ కులు మాచవరపు జూలియన్, కాకుమాను రవి, గుదే రాజారావు, ఏలీయా తదితరులు ఉన్నారు.



## చాచా నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలి

చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: చాచా నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలు అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిడిపిఓ లక్ష్మీదేవి ఆదేశాలతో చుండూరు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవం వేడుకలను అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకుంటారన్నారు. పిల్లల కు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులు,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

## పిల్లలకు ఉన్నత విద్యను అందించాలి



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పిల్లలకు ఉన్నత విద్యను అందించేలా తల్లిదండ్రులు కృషి చేయాలని అంగన్వాడీలు కోరారు. శుక్రవారం మండలం పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో సూపర్వైజర్లు నాంచారమ్మ విజయలక్ష్మి సూచనలతో బాలల దినోత్సవం వేడుకలను అంగన్వాడీలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ బాలల యొక్క హక్కులు స్వేచ్ఛ హక్కు జీవించకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు అన్నారు. బాలల హక్కుల కు భంగం కలిగిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కు కాల్ చేసి సహాయం తీసుకోవాలన్నారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి మీవాళ్లు అర్పించారు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు తల్లులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులు 10 మందికి నూతన దుస్తులను ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి ఆర్మీ రిటైర్డ్,టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు, షేక్ ఇబ్రహీం, షేక్ బాష,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు శాఖా గ్రంథాలయంలో 58వ,జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిలుగా గ్రామ ఉపసర్పంచ్ ధూళిపూడి గోపాలకృష్ణమూర్తి హాజరై గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభించారు. తదుపరి జవహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి గ్రంథాలయ అధికారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర సమర పోరాటంలో గ్రామాలలో గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర పోషించాయన్నారు. నేటికీ సమాజంలో గ్రంధాలయాలు ప్రజలకు,విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతు న్నాయన్నారు. యువతకు గ్రంథాలయాలలో లభించే పుస్తకాల ద్వారా అపార జ్ఞానం కలుగుతుంద న్నారు. ఉద్యోగ పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి దినపత్రికలు చదవాలని తద్వారా జ్ఞాన సముపార్జన చేయాలన్నారు. ఈరోజు నుండి నవంబరు 20 వరకు జరుగు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విద్యార్థినీ విద్యార్థులు అందరూ హాజరై వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.



## ఇమామ్లకు, మౌజన్లకు గౌరవ వేతనం అందించడం హర్షనీయం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని మసీదుల ఇమామ్ ,మౌజన్ లకు గౌరవ వేతనం అందించడం అభినందనీయమని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంజుమన్ మసీదు ఆవరణలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రహీమ్ జానీ మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా ఉన్న మసీదుల ఇమామ్ ,మౌజన్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో 90 కోట్లు నిధులు కేటాయించడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర మొత్తం మీద ఇమామ్లకు , మౌజన్ లకు బకాయిగా ఉన్న గౌరవ వేతనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్ సమావేశంలో విడుదల చేయడాన్ని ముస్లిం సమాజం అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ముస్లిం ల కోసం పాటుపడుతున్న ముస్లిం మైనార్టీ శాఖ మాత్యులు ఎన్ ఎమ్ డి ఫారూఖ్, స్టేట్ వర్క్ బోర్డ్ చైర్మన్ ఎం ఏ అజీజ్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసనసభ్యులు వేగేసేన నరేంద్ర వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాజీవలి సెక్రటరీ అబ్దుల్ కరీం సభ్యులు అబ్దుల్ మజీద్ టిడిపి మైనార్టీ నాయకులు ఫరీద్ మస్తాన్ , షంషీ ఆజం , మత పెద్దలు పాల్గొన్నారు.

## బాలలు ఆట పాటలు, క్రమశిక్షణతో ఎదగాలి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్టువర్ట్ పురం గిరిజన బాలుర హాస్టల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ బుల్ల సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయ అధికారి ప్రకాష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం విద్య, క్రమశిక్షణ, ఆరోగ్యంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని సూచించారు. గిరిజన పిల్లలు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలను పొందేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్ర మాలు, వసతి సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు. బాలల ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకర మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ వి.భగవాన్ దాస్ మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది స్థానిక పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి



పిట్టలవానిపాలెం,మేజర్‌న్యూస్: హెల్మెట్ వినియోగంతో ప్రమాదాల నుంచి రక్షణ లభిస్తుందని హెల్మెట్ తలకు భారం కాదని రక్షణ ఇస్తుందని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్‌అన్నారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చందోలు హైవేలో శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టిన ఎస్ఐఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపి ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనానులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన వాహన పత్రాలు వెంట ఉండాలని సూచించారు. అలాగే మద్యం సేవించే వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం ద్వారా ప్రమాదలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు మైనర్లకు ఎవరు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు అభ్యర్థించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సుబ్బారావు మరియు సిబ్బంది ఉన్నారు.



## ఎన్డీఏ కూటమి విజయం పట్ల హర్షం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: బీహార్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీజేపీ పార్టీ రాష్ట్ర మైనారిటీ నాయకులు షేక్ కరిముల్లా తెలిపారు. కర్లపాలెంలో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి నితీష్ కుమార్ ఆధ్వర్యంలో వరసగా 5 వ సారి ఇంతటి ఘనవిజయం సాధించడం వెనుక పార్టీ బూత్ స్థాయి నుంచి పనిచేసిన కార్యకర్తల కృషి అద్భుతమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ఓట్ చోరీ అని దుష్ప్రచారాలు చేసిన ప్రజలు పట్టించుకోలేదన్నారు. బీహార్ రాష్ట్ర ప్రజలు ఓటు సేవ్ అనే మోడీ గారి నినాదాన్ని ,సుస్థిర సుపరిపాలన, అభివృద్ధిని మాత్రమే దృష్టిలో పెట్టుకొని మరల ఇంతటి ఘన విజయంను అందించారని కరిముల్లా వివరించారు. ఈ కార్యక్రమంలో ఛందోలు లింగోద్భవ శివలింగం బోర్డు ఛైర్మన్ పరిమి రామకృష్ణ సాయి,కౌవుతా చక్రధర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ కేసులన్నీ పరిష్కరించాలి



నగరం, మేజర్ న్యూస్: స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని పెండింగ్ ఇన్వెస్టిగేషన్, ట్రైల్, ఎన్‌బిడబ్ల్యు, లోక్ అదాలత్ కేసులన్నీ పరిష్కరించాలని ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ కె. విజయ ఆదేశించారు. శుక్రవారం ఆమె స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లో రికార్డులన్నీ పరిశీలించి, బుక్ చేసిన కేసుల వివరాలు సిఐ మార్టూరి శ్రీరామ్‌ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్ కేసులన్నీ పరిష్కరించాలని ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బాపట్ల శాఖ గ్రంథాలయం నందు శుక్రవారం ప్రారంభించి ఉన్నారు . ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బాపట్ల తహసిల్దార్ షేక్ షాలిమా అయ్యంకి వెంకటరమణయ్య గారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం నెహ్రూ గారి చిత్రపటాని బాపట్ల మండల విద్యాశాఖ అధికారి ఎస్. నిరంజన్ గారు పూలమాలతో అలంకరించి ఉన్నారు. అనంతరం జరిగిన సభకు గ్రంథాలయ అధికారి ఏ. శివాజీ గణేషన్ అధ్యక్షత వహించి ఉన్నారు, వారు ఈ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు యొక్క ప్రాముఖ్యతను సభకు తెలియపరచి, విద్యార్థినీ విద్యార్థుల చేత గ్రంథాలయ వారోత్సవాల ప్రతిజ్ఞను చేపించి ఉన్నారు. ఈ సందర్భంగా బాపట్ల తహసిల్దార్ షేక్ షాలిమా మాట్లాడుతూ గ్రంథాలయాలు అంటే విజ్ఞాన భండాకారాలని కావున విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని విజ్ఞానవంతులు కావాలని తెలిపి ఉన్నారు. ఈరోజు విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నత స్థితికి రావడానికి ఎన్నో అవకాశాలను ప్రభుత్వం సమకూర్చోందని కావున వాటిని ఉపయోగించుకొని జీవితంలో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థితికి రావాలని అలా రావాలి అంటే ప్రతి ఒక్కరు కూడా పుస్తక పఠనం అలవాటు చేసుకుని వాటి ద్వారా ఉన్నత స్థితికి రావాలని తెలిపి ఉన్నారు, అలాగే మరొక ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాపట్ల విద్యాశాఖ అధికారిఎస్. నిరంజన్ విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో తట్టుకొని నిలబడాలి అంటే వారు తప్పనిసరిగా ఎన్నో పుస్తకాలు చదివితే గాని ఉన్నత స్థితికి రాగలరు ,అలాంటి అవకాశం కేవలం గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం వల్లే సాధ్యపడుతుంది, కావున ప్రతి ఒక్కరు కూడా ఖాళీ సమయములో తప్పనిసరిగా గ్రంథాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవాలని తెలిపి ఉన్నారు. ఎంతోమంది మహనీయులు గ్రంథాలయాలు ఉపయోగించుకొని ఉన్నత స్థితికి వెళ్లారని వారి జీవిత చరిత్రలు తెలుసుకొని వారు అడుగజాడల్లో నడవాలి అంటే వారికి సంబంధించిన పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపి ఉన్నారు. ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి సాయిబాబా తన ప్రసంగంలో నెహ్రూ గారి జీవిత చరిత్రను విద్యార్థిని విద్యార్థులకు తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చాపల సుబ్రహ్మణ్యం కార్యదర్శి శేషాద్రి నాయుడు బాబు రావు వెంకటేశ్వర్ రెడ్డి మొదలైన పెద్దలు గ్రంథాలయాల ఆవశ్యకతను విద్యార్థిని విద్యార్థులకు తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పిల్లలలో మనోధైర్యాన్ని కలిగించాలి :సూపర్వైజర్

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పిల్లలను ఉన్నత విద్యలో అధిరోహించేలా ప్రోత్సహించాలని, వారిలో మనోధైర్యాన్ని కలిగించేలా పిల్లలను తీర్చిదిద్దాలని వేమూరు సెక్టార్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.శుక్రవారం జంపని అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అమృతవాణి మాట్లాడుతూ బాలలు జీవించే హక్కు,స్వేచ్ఛ హక్కు, చదువు కునే హక్కుల గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు పిల్లల చేత పొలం పనులు,గృహాలలో పనులు చేయించడం లాంటి పనులు చేయరాదు అన్నారు.దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ ను అత్యవసర సమయంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో క్రాప్ సంస్థ సిఫెప్సి కీర్తన అంగనవాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.



## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

అద్దంకి, మేజర్న్యూస్: అద్దంకి గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో మరో గ్రంథాలయ ఉద్యమం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ.. అద్దంకి శాఖ వారి సౌజన్యంతో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమం అద్దంకి గ్రంథాలయం నందు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముందుగా బాలబాలికలచే జాతీయ జెండా ఆవిష్కరణ, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరో గ్రంథాలయ ఉద్యమం ఏపీ సభ్యులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. గ్రంథాలయ శాఖ అధికారిని సిహెచ్ వి ఎల్ వసుంధర దేవి మాట్లాడుతూ పుస్తక పఠనం మీ అభిరుచి అయితే మీ లక్ష్యం మీ చేతుల్లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, గాదేపల్లి దివాకర్ దత్తు, డాక్టర్ ఆనందు, కే బుజ్జి బాబు, సుగుణ రావు, బీడీసీఎల్ బి రమేష్ గాంధీ,, శశిధర్, టీచర్ శ్రీనివాసరావు, ఎం రాజు, సుబ్బారావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## శత్రు పురుగులు-మిత్ర పురుగుల నిష్పత్తిని గమనించాలి: ఏవో

నిజాంపట్నం, మేజర్ న్యూస్: పొలంబడి ద్వారా తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించ వచ్చుని జడ్పీటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య రైతులకు సూచించారు. మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు వ్యవసాయ పద్ధతిలో పండించే మెలుకువలను వివరించారు. ఏవో విజయ రాజు మాట్లాడుతూ రైతు స్థాయిలో శత్రు పురుగులు మరియు మిత్ర పురుగుల నిష్పత్తిని తెలుసుకున్నప్పుడే ఆశించిన దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. మిత్ర పురుగులైన కందిరీగలు, తూనీగలు, అక్షింతల పురుగులను ఎలా కాపాడుకోవాలో రైతులకు తెలియజేశారు. అంతేకాక పొలంబడి ద్వారా నాణ్యమైన ఉత్పత్తులు సాధించి అంతిమ లక్ష్యంగా రైతులు పురుగుమందులు వాడే విషయంలో సరైన నిర్ణయం తీసుకునే విధంగా 14 వారాలపాటు శిక్షణ ఇచ్చారు. పొలంబడిలోని పండించిన పంటకు పండించని పంటకు వ్యత్యాసాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పం దర బోయిన శ్రీనివాసరావు, వీఏఏ నాగమణి, నాగరాణి, రైతులు పాల్గొన్నారు.

## అనాథల మాత సింధుతాయ్ సప్కల్ 77వ జయంతి వేడుక



కనిగిరి, మేజర్న్యూస్: కనిగిరి మున్సిపాలిటీలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన లాయర్ బాల నారాయణ ఆఫీసు నందు సింధు తాయ్ సప్కల్ 77వ జయంతి సందర్భంగా శుక్రవారం మహిళలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య మాట్లాడుతూ సింధు థాయ్ జంతువుల రక్షణ కొరకు ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ టైం లో ఉద్యమాలు చేసింది అన్నారు మాల జేఏసీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు మాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రజాల నారాయణ పాల్గొని మాట్లాడుతూ సింధు థాయ్ సత్కాల్ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో అవమానాలను ఎదుర్కొని రైల్లో పాటలు పాడుతూ అడుక్కొని పూణేలో బాల నికేతన్ ఆశ్రమాన్ని ప్రారంభించి రెండు వేలమంది అనాథలను అక్కున చేర్చుకొని చదివించి కొంతమంది డాక్టర్లుగా, ఇంజనీర్లుగా లాయర్ లాగా తీర్చిదిద్ది అనాథల మాతగా పేరుపొందింది 2021లో అప్పటి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు స్వర్ణ యానాది, రిటైర్డ్ పోస్ట్మాస్టర్ కుదారి కొండయ్య, జొన్నలగడ్డ ధర్మేందర్, క ళ్ళు వెంకటనారాయణ, పాపాబత్తిని శ్రీను, ఆత్మకూరి బాలయ్య, మహిళలు పాల్గొని సింధు తాయ్ సప్కల్ మహర్కి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## శక్తి యాప్ వల్ల ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన

చీరాల, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ గసూచనలతో చీరాల పట్టణంలోని నీలం జేమ్స్ ఎయిడెడ్ హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థిని విద్యార్థుల కోసం చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమం లో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై ఏ.హరి బాబు మరియు కానిస్టేబుల్ కే.సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శక్తి బృందం ఎస్సై ఏ. హరిబాబు మాట్లాడుతూ శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ఎవరైనా ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు అరికట్టే విధంగా ఈ యొక్క యాప్ ఉపయోగ పడుతుందని వివరించడం జరిగింది. డియాలో ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్పానే హెల్ప్ లైన్ నెంబర్లు 100, 112 మీకు సమస్య వచ్చినప్పుడు ఈ నంబర్లకు కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో శక్తి టీం ఎస్ ఐ. ఎ.హరి బాబు, పిసి కే. సుబ్బారావు, స్కూ లు హెడ్మాస్టర్ ఆర్. వి రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు ఉపాధిపై శిక్షణ



బాపట్ల, మేజర్న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో కుటీర పరిశ్రమ మిల్లెట్ ప్రాసెసింగ్ ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి పై శిక్షణ కార్యక్రమం అసోసియేటెడ్ డీన్ డాక్టర్ డి డి స్మిత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిడి స్మిత్ మాట్లాడుతూ మిల్లెట్లకు పెరుగుతున్న డిమాండ్ వాటి పోషక విలువలు, విలువ వృద్ధి ఉత్పత్తుల రూపంలో మార్కెట్ విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న స్థాయి ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించడం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. ఆ గ్రూప్ ప్రాసెసింగ్ సెంటర్లు గ్రామీణాభివృద్ధికి ఎంతో కీలకమైనవి వీటి ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు మౌలిక రూపంలో అమ్మితే రైతులకు తక్కువ ధర లభిస్తుంది కానీ శుభ్రపరిచి గ్రేడింగ్ ప్యాకేజింగ్ విలువ వృద్ధి వంటి ప్రాసెసింగ్ చర్యలు చేస్తే ఉత్పత్తులకు మరింత ధర లభిస్తుంది. గ్రామీణ ప్రాసెసింగ్ యూనిట్లు రైతుకు దళారీ మార్కెట్ వ్యవస్థపై ఆధారపడకుండా స్థిరమైన ఆదాయాన్ని కల్పిస్తాయి. అలాగే మిల్లెట్, ఇతర ఆగ్రో ప్రాసెసింగ్ సెంటర్లు గ్రామాల్లోని మంచి ఉపాధిని కల్పించి వలసలను తగ్గిస్తాయి. పిండి తయారీ బేకరీ ఉత్పత్తులు ప్యాకింగ్ వంటి విభాగాల్లో మహిళలకు ప్రత్యేక అవకాశాలు లభిస్తాయి తద్వారా మహిళా సాధికారత పెరుగుతుంది పీఎం ఎఫ్ఎంఈ, పీఎం కే యు ఎస్ యుఎమ్ , పి ఎం ఈ జి పి, ఎం ఎస్ ఎం ఈ, వంటి పథకాల కింద ప్రాసెసింగ్ యూనిట్లకు రుణాలు సబ్సిడీలు లభిస్తాయి. యువత ఈ అవకాశాలను ఉపయోగించి సులభంగా వ్యాపారం ప్రారంభించవచ్చు అని శిక్షణ కార్యక్రమంలో రైతులను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాసెసింగ్ నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్ శిక్షణలో భాగంగా మట్టి బేడ్డలు తీయు యంత్రము మిల్లెట్ సుగ్రీకరణ గ్రేడింగ్ డి హస్కింగ్ పిండుల తయారీ విలువ వృద్ధి ఉత్పత్తులు డెవలప్మెంట్, మార్కెటింగ్ వ్యూహాలపై ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. పేద్ద పాదు గ్రామీణ యువత, రైతులు చిన్న స్థాయి యూనిట్ ప్రారంభించేందుకు అవసరమైన సాంకేతిక జ్ఞానం పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ బి శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ కెవిఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎస్ విష్ణువర్ధన్, డాక్టర్ కె లావణ్య, పి. పద్మ తులసి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీహార్లో ఎన్డీఏ కూటమి విజయంపై హర్షం

దొనకొండ, మేజర్న్యూస్: బీహార్లో జరిగిన ఎలక్షన్లలో ఎన్డీఏ కూటమి విజయం సాధించటంపై జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రొద్ద వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ కూటమి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నాయకత్వంలో అధికారంలో ఉందని ఒక సమర్థవంతమైన నాయకుడు దేశ ప్రధానిగా ఉండటంవల్ల దాని ఫలితాలు ఎలా ఉంటాయో ప్రజలందరికీ తెలిసిందని దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని దేశ భద్రత విషయంలో ఆపరేషన్ సింధూర లాంటి కార్యక్రమాలు చేయడంలో గాని అభివృద్ధి విషయంలో స్వాతంత్రాన తరం ఇప్పటికీ రైలు చూడని ఎన్నో రాష్ట్రాలకు రైల్వే సౌకర్యం కల్పించిన ఘనత ఎన్డీఏ కూటమి దని కొనియాడారు పేద మధ్యతరగతి ప్రజల కోసం జీఎస్టీని సవరించటం, వందే భారత్ లాంటి రైళ్లు తీసుకురావటం, మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అనే నినాదంతో దేశం అభివృద్ధి పదంలోకి తీసుకెళ్లటం మూలంగానే ఇవాళ మరోసారి బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

# పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి వైసిపి లేదు: విన్నకోట సురేష్



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మిధున రెడ్డికి లేదని జనసేన నాయకులు సురేష్ అన్నారు.. బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి. శేషాచల అటవీ ప్రాంతంలోని మంగళంపేట అటవీ భూముల్లో భారీ ఎత్తున కబ్జాలకు సంబంధించిన ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో స్పష్టంగా అడవిలో సుమారు రెండు లక్షల ఎర్రచందనం చెట్లకు పైనే ఆక్రమణకు గురైనట్లు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని, ఫారెస్ట్ లో విశాలాంధ్రమైన భవనం ఎలా నిర్మించాలని ఆ భవనానికి అనుమతులు ఉన్నాయని ప్రశ్నించారు.. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ఎక్స్ వేదికలో ఉప ముఖ్యమంత్రి పై విమర్శలు సెటైర్లు వేయటం వారి అవినీతిని కప్పుపుచ్చుకోవడమేనని ఆయన ధ్వజమెత్తారు..ఫారెస్ట్ లో సుమారు 2000 సంవత్సరాలంలో 76.74 ఎకరాలను కొనుగోలు చేశామని మరే అన్నారు.. మీరు కొనుగోలు చేసిన భూమి ని రీ సర్వే చేస్తే 103 ఎకరాలు ఎలా వచ్చిందని పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని ప్రశ్నించారు. 33 ఎకరాల అటవీ భూమిని కబ్జా చేశారని ఆయన అన్నారు. ఫారెస్ట్ ల్యాండ్ ని ఏ చట్ట ప్రకారం మీరు కొనుగోలు చేశారు మిధన్ రెడ్డి అని ప్రశ్నించారు.. కబ్జా చేసిన స్థలంలోనే అక్రమ నిర్మాణాలు నిర్మించుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు గట్టుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దీన భాస్కర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

బాపట్ల , మేజర్‌న్యూస్: పట్టణంలోని దగ్గుమల్లి వారి పాలెం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలు కీ.,శే.,రవికుమార్ జన్మదినం, చిల్డ్రన్స్ డే సందర్భంగా దీన భాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠ శాలకు రెండు రివాల్వింగ్ కుర్చీలు, విద్యార్ధినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్యాడ్లు, పెన్సిళ్లు, అంగన్వాడి కేంద్రానికి స్టీల్ ర్యాంక్, చిన్నారులకు పలకలను దగ్గుమల్లి రవికుమార్ కుమారుడు ఆది ఆంధ్ర కోఆపరేటివ్ కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ అధ్యక్షులు గుండాల విజయ్ డేవిడ్ రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ దగ్గర మల్లి జోసఫ్ కెనడీ గుండాల విమల్, సువర్ణ రాజు, పెరికల అంకుల్,దగ్గుమల్లి సుగుణ సెలీనా, సంఘ పెద్దలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## వీర్లంకమ్మ అమ్మవారికి పూజలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలంలోని నాగరాజు పాలెం గ్రామంలో కొలువై ఉన్న వీర్లంకమ్మ అమ్మవారికి గ్రామ సర్పంచ్ షేక్ మస్తాన్ భీ ,ఖాసీం వలి దంపతులు, రెడ్డి సంఘం నాయకులు అవతారపాడు గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మ పోలిరెడ్డి నూతన వస్త్రాలను బహూకరించి పూజలు చేశారు. అలాగే అమ్మవారి ఆలయ నిర్మాణానికి చేయూతనందిస్తానని పోలి రెడ్డి తెలిపారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాములకు నూతన వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, వెంకట సుబ్బారావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు

# నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల, వేట పాలెం మండలాల్లోని పలు ప్రాంతాల్లో విద్యు త్ మరమ్మత్తులు కారణంగా శనివారం కొన్ని గంటల పాటు సరఫరాను నిలిపివేస్తున్నట్లుగా విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.లైన్స్ మరమ్మతుల కారణంగా జండ్రపేట,పాత చీరాల,రామకృష్ణ పురం దేవాంగపురి,దండుబాట హరి ప్రసాద్ నగర్ ,గాంధీనగర్ సాల్మన్ సెంటర్,కొత్తపాలెం విఠల్ నగర్ మొదలగు ప్రాంతాలకు శనివారం ఉదయం తొమ్మిది గంటలనుండి పదిగంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయబడునని కావున ప్రజలు సహకరించగలరనీ చీరాల ఢీ 2 సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి శంకర్ తెలిపారు.33/11 కేవీ గంజిపాలెం సబ్ స్టేషన్ లోని 11 కె.వి భావనాఋషిపేట ఫీడర్ నందు విద్యు త్ లైన్ల కండెన్సర్ మార్పిడి కారణంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివే యబడుతుందని, కావున ఆ ఫీడర్ లోని మూడు రోడ్ల సెంటర్ రామాపురం రోడ్డు పాపాయి పాలెం రోడ్డు లక్ష్మీ శ్రీనివాస్ కాలనీ విద్యుత్ సరఫరా నిలిపివేయపడుతుందని అన్నారు. చీరాల సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ సందర్భం గాశనివారం ఉదయం 9:00 నుంచి 10:30 వరకు సాయి కాలనీరాంనగర్, కొత్తపేట మరి యు పేరాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావున విద్యుత్ వినియోగ దారులు అందరూ సహకరించవలసిందిగా కోరుచున్నామని విద్యుత్ అధికారులు తెలిపారు.



## పట్టణంలో శుభ్రతా కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు

బాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రధాన రహదారులను మున్సిపల్ కమిషనర్ ఇన్ రఘునందన్ రెడ్డి శుక్రవారం స్వయంగా పర్యటించారు. పర్యటనలో శుభ్రత పనుల పురోగతిని సమీక్షించి శానిటరీ సిబ్బంది సెక్రటరీలకు మార్గదర్శక లు సూచించారు.కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ప్రాంతంలో చెత్త సేకరణను ప్రతిరోజు సమయానికి పూర్తిచేయాలని,అలాగే డ్రైనేజీ లైన్లు తరచూ పరిశీలించి ఎక్కడైనా బ్లాకేజీలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు.బాపట్లను మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు పురపాలక సంఘం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని కమిషనర్ తెలిపారు.



## బాల్యం ఎంతో విలువైనది

రేపల్లె, మేజర్‌న్యూస్: బాల్యం ఎంతో విలువైనదని దాన్ని మరింత గుర్తుండేలా మంచి పనులతో చిన్న చిన్న ఆనందాలతో హాయిగా గడపాలని డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ అవర్ణ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా కరెస్పాండె ట్ అవర్ణ చిన్నారులతో కలిసి నెహ్రూగారి చిత్ర పటానికి పూల మాలలతో అలంకరించి నివాళులు అర్పించారు. విద్యార్థులందరు ఆటపాటలతో గడిపారు.

# తెలుగు భాషా సాహిత్యం అంశంపై అవగాహన



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆధునిక సాహిత్యం చదువుట ద్వారా ఆధునిక సమాజ జీవన విధానం విద్యార్థులు తెలుసు కుంటారని చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ పత్తూరి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఏబీఎన్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా సాహిత్యం సామాజిక విలువలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ పత్తూరి మాట్లాడుతూకుటుంబసంబంధాలు విలువలు వ్యక్తిత్వ వికాసం అలవడుతుందని అభి వ్యక్తీ నైపుణ్యాల కోసం అనుదినం దిన పత్రిక లను సాహిత్య పుస్తకాలను చదవా లన్నారు . తెలుగు నసాహిత్యం విద్యార్థులలో సామాజిక స్పృహ ను పెంచుతుందన్నారు.విద్యార్థులలో మానసిక వికాసం విలువలు పెంపొందిస్తాయని తెలిపారు . విద్యార్థలలో సాహిత్య పఠనాసక్తి ని కలిగించుట కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. విద్యార్థుల నేడు అవసరం తెలుగు భాష సాహిత్యం జాతి ఉనికి సంస్కృతి చరిత్రకు ఆధారం నేటి సమాజానికి ముఖ్యంగా విద్యార్థులకు ఎంత అవసరమో తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష సాహిత్యం నేటి విద్యార్థులకు మంచి ఆలోచనలు సామాజిక విలువలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏ ఇ కో ఆర్డినేటర్ నరసయ్య, తెలుగు అధ్యాపకులు యం . భీమయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .



## బీహార్‌లో బిజెపి గెలుపు సంబరాల్లో నాయకులు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బీహార్ లో బిజెపి పార్టీ 200 సీట్లకు పైగా గెలిచిన సందర్భంగా బాపట్ల పట్టణ బిజెపి జిల్లా అధ్యక్షులు కొండమోది బంగారు బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద యువమోర్చా నాయకులు నాళం నరేష్ మరియు మహిళా మోర్చా మైనారిటీ మోర్చా ఆధ్యాత్మిక మోర్చా అందరు కలిసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బంగారు బాబు మాట్లాడుతూ ప్రధాని మోదీ పేద ప్రజలకే కాకుండా మధ్యతరగతి ప్రజలు సంపన్న వర్గాల వారికి మేలు చేసే పథకాలు ప్రవేశపెట్టిన తరువాత ప్రతి రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి వస్తుంది అన్నారు. జీఎస్టీ తగ్గింపు, ఆయుష్మాన్ భారత్, పెట్టుబడి సాయం రైతులకు పెట్టుబడి సాయం, 12 లక్షల ఆదాయం పరిమితి, చేనేత, ఎల్ఐసి వస్తువులకు టాక్స్ లేదని అన్నారు.ఈ కార్యక్రమం లో బాపట్ల పట్టణ యువమోర్చా అధ్యక్షులు నాళం నరేష్, జొన్నకోటి శ్రీనివాస్, ఇమ్మడిశెట్టి రాము, తాడికొండ శివ, ఎల్లాపుల వెంకటేశ్వర్లు, మల్లెల శివ,అన్నం మాధవ, పారెపల్లి చంద్ర, పారెపల్లి సురేష్, మామిడి రమేష్, పేరాల రావి, తాళ్లూరి శ్రీను, కర్నేటి మోహన్, బచ్చు సురేష్, గుగ్గిలం శ్రీను, బుర్లే రాత్తయ్య, మామిడి రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## నేటి బాలలే రేపటి పౌరులు

కర్లపాలెం, మేజర్ న్యూస్.నేటి బాలలే రేపటి పౌరులు అని సమతుల ఆహారం తీసుకొని ధృఢంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు ప్రత్తిపాటి సుభాషిణి అన్నారు. కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం హైస్కూల్ లో బాలల దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం, అనారోగ్య ఆహారం గురించి వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ టి పుష్ప,ఏ ఎన్ ఎం మరియమ్మ,ఉపాధ్యాయులు మల్లిఖార్జున రెడ్డి,బాపూజీ, వెంకటేష్, అదంబి,హేమలత తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ మధుమేహ అవగాహనా దినోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఈ ఇన్సులిన్ కనుగొన్న శాస్త్రవేత్త సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ యొక్క జన్మదినా న్ని ప్రపంచ మధుమేహ దినోత్సవంగా జరుపుకుంటామని వైద్యాధికారి డా. శ్రావణ్య తెలిపారు.శుక్రవారం రేపల్లె మండలం మోళ్ళగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మధుమేహ దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డా. శ్రావణ్య మాట్లాడుతూ మధుమేహం అనేది రక్తం లో చక్కెర(గ్లోకోజ్) స్థాయి అధికంగా విడుదల అవ్వటం ఇన్సులిన్ పనితీరు సరిగజరగక పోవటాన్ని మధుమేహ వ్యాధి గా పేర్కొంటామని తెలిపారు.ఇందులో టైప్ 1 మధుమేహం అనేది చిన్న వయసు లోనే వస్తుందని దీనికి ఇన్సులిన్ ఇంజక్షన్లు అవసరం అవుతాయని టైప్ 2 మధుమేహం పెద్ద వయసు వారిలో వస్తుందని ఇది జీవన శైలి అధిక బరువు ఆహార అలవాట్లు, అధిక కొవ్వు, చెక్కరలతో కూడిన ఆహారంవల్ల, ఒత్తిడి, నిద్రలేమి, వంశపారంపర్య కారణాల వల్ల వస్తుందని మధుమేహం అనే వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని వివరిం చారు. కార్యక్రమంలో డా. తల్లి సాయి బాబు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బేతపూడిలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు

రేపల్లె, మేజర్‌న్యూస్ : స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) విభాగం ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన బేతపూడి నందుగల మండల అప్పర్ ప్రైమరీ పాఠశాల నందు స్పెషల్ క్యాంపు ఈ నెల 22 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు వారం రోజులపాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. టి. సి రవి చంద్ర కుమార్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎమ్ దాసు ఒక ప్రకటనలోతెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## విద్యార్థులకు సురక్షితమైన త్రాగు అందించేందుకు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజలతో పాటు విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు సురక్షిత త్రాగునీరు అందించాల్సిన భాధ్యత సంబంధిత అధికారులపై వుందని, అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఆర్డబ్ల్యూఎస్. శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీ రాజ్, సంక్షేమ వసతిగృహాల అధికారులు, విద్యా శాఖ అధికారులతో సమావేశమై ప్రజలకు, విద్యార్థులకు సురక్షిత త్రాగునీరు అందించేలా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలతో పాటు విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు సురక్షిత త్రాగునీరు అందించాల్సిన భాధ్యత సంబంధిత అధికారులపై వుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంజయ్ కుమార్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నిర్మలా జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఏపిఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్ డిసిఓ జయ, జిల్లాలోని మున్సిపల్ కమీషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో ఆయుర్వేద వైద్య శిబిరం




ఒంగోలు, మేజర్‌న్యూస్ :మైనంపాడులో డైట్ కళాశాలలో ప్రిన్సిపల్ సామా సుబ్బారావు అధ్యక్షతన ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డా. భ్రమరాంబ విచ్చేసి ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. అనంతరం వైద్య సేవలను అందించారు. అనంతరం మాట్లాడుతూ చరకుడు, శుశ్రుతుడు లాంటి భారతీయ వైద్య ప్రముఖుల గొప్పతనాన్ని వివరించారు. శుశ్రుతుడు లాంటి భారతీయ వైద్య ప్రముఖుల గొప్పతనాన్ని తెలియజేశారు. శరీరము, మనస్సుకు గల సంబంధాన్ని విపులీకరించారు. ఈ కార్యక్రమంలో వి. మార్కండేయులు, నాగ ప్రసూన, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ మనుగడకు మొక్కలే ఆధారం



దొనకొండ, మేజర్‌న్యూస్: మానవ మనుగడకు మొక్కల ఆధారమని వాటిని పెంచి పరిరక్షించుకునే బాధ్యత మనందరి పైన ఉందని జిల్లా లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ అన్నారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆదేశాల మేరకు మండలంలోని అరవల్లిపాడు గ్రామంలో శుక్రవారం పరిటాల సురేష్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మానవ వాలి మనుగడకు మొక్కలు ఆధారమని మొక్కలు పెంచకపోతే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఒజోన్ పొరను రక్షించాలి అంటే మొక్కలు విరివిగా నాటాలి వాటిని రక్షించుకోవాలన్నారు. పచ్చదనం పరిశుభ్రత కోసం మనమందరం కృషి చేయాలి అన్నారు వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే ప్రతిఒక్కరూ బాధ్యతగా వారి ఇంటి పరిసరాలలో మొక్కలు పెంచాలన్నారు. చెట్లు నరకడం వలన వర్షాలు సరిగ్గా పడవన్నారు. వర్షాలు సకాలంలో పడాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కోటయ్య, తోపురి రమేష్, కమ్మ వెంకటేశ్వర్లు, కుంట శ్రీను, వెంకట్ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై విస్తృత స్థాయిలో అవగాహన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎయిడ్స్ నివారణతో పాటు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనే కార్యక్రమాలు చేపట్టిందని, దీనిలో భాగంగా ఇంకా గ్రామీణ స్థాయి వరకు విస్తృత అవగాహన కల్పించేందుకు ఒక వినూత్నమైన వాహనాన్ని కేటాయించిందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్ వాహనాన్ని శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో రిబ్బన్ కట్ చేసే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో పాటు వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితులు వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు కౌన్సిలింగ్ పొందేందుకు ప్రత్యేక వాహనాన్ని ప్రభుత్వం రూపొందించి జిల్లాకు అందించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి బాలాజీ, సెక్టోరల్ అధికారులు, ఎయిడ్స్ నివారణ, వెల్నెస్ సెంటర్ల సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా బాలల దినోత్సవం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలోమండల ఎంఆర్సిలో ఐఈఆర్‌టీ టీచర్ కోటేశ్వరరావు దంపతుల సౌజన్యంతో చిల్డ్రన్స్ డే, మనదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పాఠశాల యందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు ఆటలు పాటలు పోటీలు పెట్టి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కాలేషావలి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ చాచా నెహ్రూకి పిల్లలంటే ఇష్టం, అందుకే ఆయన ఎక్కువసేపు పిల్లలతో గడిపేవారని, మంచి దార్శనికుడని కొనియాడారు. రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్ణ చంద్రరావు, సెక్రటరీ అలహరి హరిప్రసాద్,ట్రెజరర్యమ్మన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళకు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



పంగులూరు, మేజర్‌న్యూస్: ఒంటరిగా జీవనం సాగిస్తూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళకు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ఆర్థిక సాయం చేశారు. పంగులూరు మండలం రేణింగవరం లోని చోడ వెంకటేశ్వర్లు ఇటీవల మరణించారు. వారికి ముగ్గురు కూతుర్లు చిన్న కూతురు భర్తతో గొడవల కారణంగా ఇక్కడే ఉంటూ వృద్ధాప్యంలో ఉన్నతండ్రి చూసుకుంటూ పొలం పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. ఇటీవల వెంకటేశ్వర్లు మరణించడంతో . ఒంటరిగా జీవనం కొనసాగిస్తున్న మహిళను మండల సంఘ కార్యవర్గం వారి యోగక్షేమాలు తెలుసుకొని సంఘ అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం వారికి 5000 ఆర్థిక సహాయం అందించారు. సంఘం గౌరవ అధ్యక్షులు తక్కెళ్లపాటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి టి.నాగేంద్రప్రసాద్, విశ్వబ్రాహ్మణ పెద్దలు శ్రీనివాసరావు, బొగ్గవరపు శ్రీనివాసులు, నందిగామ వాసు బాబు పతకమూరి ప్రసన్న ఆంజనేయులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి , మేజర్‌న్యూస్:15వ తేదీ 33/11కె. వి. చీమకుర్తి సబ్ స్టేషన్ వద్ద 33కెవి బి లైన్ వర్క్ జరుగును. కావున ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ అంతరాయం కలుగును. కావున చీమకుర్తి సబ్‌స్టేషన్ పరిధిలో చీమకుర్తి టౌన్‌మొత్తం, గోను గుంట కేవీ పాలెం, ఏలూరి వారి పాలెం, పిడతలపూడి రామచంద్రా పురం, మువ్వవారిపాలెం మర్రిపాలెం జీవీల్ పురం, గుడిపూడివారిపాలెం గ్రామా లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చీమకుర్తి, విద్యుత్ శాఖ, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం పురస్కరించుకొని గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్లో గల సెయింట్ పాల్స్ ఎయిడెడ్ హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా, ఆయనకు పిల్లలంటే ఇష్టం కనుక, ఆయన జన్మ దినోత్సవంను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ప్యానెల్ న్యాయవాది మోడి పిచ్చయ్య, న్యాయవాది ఎం.ఏ.రైడర్ బాబు మాట్లాడుతూ రాజ్యాంగము, మోటార్ వెహికల్స్ చట్టం, విద్యా హక్కు చట్టం, ఫోక్సో చట్టం, జువైనల్ జస్టిస్ బోర్డు, ఆస్తి హక్కు, ర్యాగింగ్ నిరోధక చట్టాలను గురించి తెలియజేశారు. పలు ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ ఎన్.తిమోతీ ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో మేధో వికాసం



దర్శి, మేజర్‌న్యూస్: పుస్తకపఠనంతో మీదేవ వికాసం పెంపొందించుకోవచ్చునని ఎంఈఓ రమాదేవి అన్నారు. శాఖా గ్రంథాలయం దర్శి నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయము నందు మొదటిరోజు బాలల దినోత్సవం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారి బి.రమాదేవి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా మండల విద్యాశాఖ అధికారి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. చాచా నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం వి విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు గౌతమి స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, బీడీసీఎల్ వి.కోటయ్య, ఆర్ సుధాకర్, వై.పద్మావతి, భూషణ్‌రావు, చెంచులింగం, డేవిడ్, సుజాత, మోషే, రామకోటి రెడ్డి, శ్రీనివాసరావు, వెంకటరావు, కొండారెడ్డి, జివి రెడ్డి పాఠకులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15న శనివారం అమరావతి గ్రౌండ్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం, కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 08402 – 272727, 7382 601555 సంప్రదించాలన్నారు.



## చర్మరోగ పరీక్షల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 17వ తేదీ నుంచి చేపట్టే చర్మరోగ పరీక్షల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏ రోగమైనా ప్రారంభ దశలోనే గుర్తిస్తే తగిన జాగ్రత్తలు, వైద్యం తీసుకోవడం ద్వారా నివారణ సులువు అవుతుందన్నారు. ఈ దిశగా వైద్య, జిల్లా పరిషత్, పంచాయతీ, విద్య శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ నెలాఖరు వరకు జరిగే చర్మరోగ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. దీనికి సంబంధించిన పోస్టరును ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ నివారణ అధికారి బాలాజీ, జిల్లా ఉపవిద్యాధికారి చంద్రమౌళీశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల కౌంటింగ్ ను వీక్షించిన బిజెపి నాయకులు



పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక బెల్లంకొండ నగర్ ఆస్త ప్యాలస్ లో బీహార్ ఎన్నికల కౌంటింగ్ ను శుక్రవారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష,ఆకుపాటి లక్ష్మణ్, నూతక్కి నాగేశ్వరరావు, షేక్ రఫీ, షేక్ భాష, ఎన్డీఏ కూటమి నాయకులు కల్లూరి రవికుమార్ రెడ్డి, బెల్లంకొండ శ్రీనివాసరావు,గురివిశెట్టి నాయుడు తదితరులు దూరదర్శన్ లో వీక్షించారు. ఎన్డీఏ కూటమి 243 సీట్లకు గాను 202 సీట్లు సాధించి భారీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆనందోత్సాహాలతో టపాసులు కాల్చి,స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

## 58వ గ్రంధాలయ వారోత్సవాలు

పెద్దారవీడు, మేజర్ న్యూస్. శాఖా గ్రంథాలయం పెద్దారవీడు లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించబడినవి ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి శ్రీనివాసులు గారు మరియు కస్తూర్బా స్కూలు టీచర్లు పాల్గొన్నారు చాచా నెహ్రూ చిత్రపటమునకు మరియు సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటమునకు పూలమాలవేసి నమస్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని సతినియోగం చేసుకోవాలని విజ్ఞానాన్ని పెంచుకోవాలని నెంబర్ చెప్పులు తీసుకోవాలని ఈ వారం రోజులు జరిగే కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు వై వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను మెంబర్షిప్ తీసుకొని పుస్తకాలను చదివి విజ్ఞానవంతులు కావాలని కోరారు.

## విశ్వనాధపురంలో దొంగతనం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాధపురంలోని కరెంట్ ఆఫీస్ వీధిలోని ఓ ఇంటిలో దొంగతనం జరిగింది. అయితే గృహ యజమాని కొనకలమిట్ల మాజీ ఎంపీపీ ఉడుముల రామ్ నారాయణ రెడ్డి ఇంటికి తాళం వేసి విదేశాలకు వెళ్లారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండడాన్ని గమనించిన ఆ ప్రాంతవాసులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీం రంగంలోకి దిగి ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటనపై ఎస్సై వి వేమన కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డయాబెటిస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ కే.శివచెన్నయ్య



పంగులూరు, మేజర్‌న్యూస్: రక్తంలో చక్కెర స్థాయి పెరగటం ద్వారా డయాబెటిస్ అనే వ్యాధి వస్తుందని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కే. శివ చెన్నయ్య అన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు డయాబెటిస్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ చెన్నయ్య మాట్లాడుతూ, డయాబెటిస్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. డయాబెటిస్‌ను రెండు రకాలుగా విభజిస్తారని, టైప్ వన్ , టైప్ 2 డయాబెటిస్ గా ఉంటాయని ఆయన చెప్పారు. ఎక్కువగా జంక్ ఫుడ్స్ తినటం వలన, వ్యాయామం చేయకపోవడం వలన, ఎక్కువగా తీపిక పదార్థాలు తీసుకోవడం వలన, కుటుంబంలో ముందే డయాబెటిస్ సమస్య ఉన్నవాళ్లు ఉండటం వలన (జెనెటిక్ కారణాలు) వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. డయాబెటిస్ వచ్చినప్పుడు ఎక్కువ దాహం వేయటం, తరచూ మూత్ర విసర్జన, అలసట, గాయాలు నెమ్మదిగా మానటం, లాంటివి కనిపిస్తాయని చెప్పారు. ప్రతిరోజు వ్యాయామం చేయాలని, కనీసం 30నిమిషాలు అయినా ఆటలాడాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, పండ్లు కూరగాయలు తక్కువ నూనె ఉన్న వంటలు తినాలని, జంక్ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్ తగ్గించాలని, బాగా నిద్రపోవాలని, తరచూ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ శివ చెన్నయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమేపల్లి శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, హెల్త్ డిజిటల్ భానుమతి, పలువురు ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## బిజెపి సంబరాలు



దర్శి, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ బీహార్లో ఘన విజయం సాధించిన సందర్భంగా దర్శి పట్టణం లో బిజెపి నాయకులు బానసంచాలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు ఏపీ రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ మాడపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో బీహార్లో సునామి సృష్టించారని రాబోవు స్థానిక ఎలక్షన్లో గాని అసెంబ్లీ ఎలక్షన్లో గాని భారతీయ జనతా పార్టీ హవా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా నాయకుడు టి.నారాయణ రెడ్డి, మండల అధ్యక్షుడు కాకర్ల నాగసాయి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అచ్యుత గురువర్ధన్ రావు,పట్టణ అధ్యక్షులు వల్లభ వరపు అమరేశ్వర రావు,అచ్యుత్ శరత్ బచ్చు అనిల్ యువమోర్చా నాయకులు అనిల్ జనసేన నాయకులు పాపారావు,శివ కోటా చారి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్లపై అవగాహన



ఉలవపాడు మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు పోలీస్ సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వేణుగోపాలస్వామి ఆలయం, తహశీల్దార్ కార్యాలయం ప్రధాన పురవీధుల్లో పోలీస్ స్టేషన్ సిబ్బంది హెల్మెట్లు ధరించి వాహనదారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కారులో సీటు బెల్టు పెట్టుకున్న వారికి, హెల్మెట్లు ధరించిన వారికి గులాబీలతో ఎస్సై అంకమ్మ, పోలీస్ సిబ్బంది అభినందించారు.

## ఎన్ డి ఏ కూటమి విజయం అప్రతిహతం

### బీజేపీ నేత డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్ న్యూస్: బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు అభివృద్ధి, పారదర్శకత, స్థిరత్వానికి ప్రతీకగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్నే విశ్వసిస్తున్నారని తెలిపారు. మోదీ గారి విధానాలు, దూరదృష్టి, దేశ నిర్మాణంపై ఉన్న నిబద్ధత ప్రజల్లో అపార నమ్మకాన్ని కలిగించాయి. అందుకే ప్రజలు ప్రతిపక్షాలవైపు చూడకుండా, దేశాన్ని ముందుకు తీసుకెళ్లగల శక్తి మోదీగారిలోనే ఉందని మరోసారి తేల్చిచెప్పారు అని పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ప్రజల అభిప్రాయ దిశను మళ్లీ నిరూపించాయన్నారు. గతంలో ఆటవిక రాష్ట్రంగా ఉన్న బీహార్, గత 15 సంవత్సరాలుగా ఎన్డీఏ పాలనలో అభివృద్ధిపథంలో దూసుకుపోతుంది. పెద్దఎత్తున నిరుద్యోగాన్ని తగ్గించడం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల స్థాపన.. ఇవి అన్నీ కేంద్రం ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీల వల్లే సాధ్యమయ్యాయి అని ఆయన వివరించారు. ప్రధాని మోదీ బీహార్ అభివృద్ధిపై చూపిన ప్రత్యేక దృష్టితో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందడంతోపాటు, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. దేశాన్ని వికసిస్తున్న శక్తిగా తీర్చిదిద్దడంలో మోదీ గారి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని, బీహార్ ఫలితాలు ఆ విశ్వాసానికి మరొక ప్రతీకగా నిలిచాయని డాక్టర్ రామచంద్రారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కష్టపడినా ప్రతి కార్యకర్తకు, నాయకుడికి డాక్టర్ ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



పొదిలి, మేజర్ న్యూస్ : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు స్థానిక భవిత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.తొలుత జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు లంచ్ బాక్సులను జ్ఞాపికలుగా ఇచ్చారు. వారితో కలిసి యోగక్షేమలు తెలుసుకుని వారికి భోజనం వడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, ఉపాధ్యాయులు రమాదేవి, షాహీదా, మానవత పొదిలి శాఖ చైర్మన్ కాటూరి వెంకట నారాయణ బాబు, జిల్లా అధ్యక్షులు కాకునూరి ఎలమందరెడ్డి, గౌరవ చైర్మన్ మువ్వల పార్థసారధి, కన్వీనర్ కల్లం వెంకటసుబ్బారెడ్డి, దాతలు పేర్ల వెంకట శ్రీనివాసరావు, డైరెక్టర్ ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ అశోక్ బండి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, వినోద్ రాజ్, మామిడి వెంకటేశ్వర్లు, కిరణ్మయి, బెల్లంకొండ విజయలక్ష్మి, బాజీ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

## శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్:స్థానిక గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం బాలల దినోత్సవం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంనిర్వహించడం జరిగినది జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిసుబ్బారావు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వారు జ్యోతి ప్రజ్వలన చేసిజవహర్లాల్, నెహ్రూచిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు బాలల దినోత్సవం గురించి అలాగే గ్రంథాలయం గురించి గ్రంథాలయ వారోత్సవాల గురించి పూర్తిగా వివరించారు. 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయంలో నిర్వహించు వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖఅధికారి తెలియచెప్పారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

అద్దంకి, మేజర్‌న్యూస్: దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని భవాని సెంటర్ నందు గల లక్కరాజు రామయ్య ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. హిందూ ధర్మ ప్రచార నిమిత్తమై పేద విద్యార్థుల ఒక్కొక్కరికి 1000 చొప్పున 62 మందికి 62 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు గ్రూప్ టెంపుల్స్ ఇన్స్పెక్టర్ శైలేంద్ర కుమార్ తెలిపారు. పాఠశాల నిర్వహకురాలు లక్కరాజు లక్ష్మి కుమారి అధ్యక్షత వహించగా ఎంఈఓ 2 కెవి శ్రీనివాసరావు మాట్లాడారు. దేవాదాయ శాఖ తరపున పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించటం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యురాలు సింగు సుబ్బాయమ్మ, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్, నాగులపాడు సొసైటీ అధ్యక్షులు ఏనుగంటి వెంకటరామయ్య (బాబు), పాఠశాల హెచ్ఎం దుర్గాభవాని, తదితరులు ఉన్నారు.




## ఘనంగా చాచా నెహ్రూ జన్మదినోత్సవ వేడుకలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: స్థానిక టీ ఎం రావు హై స్కూల్ లో బాలల దినోత్సవం మరియు చాచా నెహ్రూ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టిప్రోలు మండల విద్యాశాఖ అధికారి దేవరాజ్, సభాధ్యక్షులుగా ఎస్ఎంసి చైర్ పర్సన్ ఎ సుగుణ కుమారి,వక్తలుగా కోటేశ్వరమ్మ,సత్య రత్న వ్యవహరించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వరరావు సారధ్యంలో విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యంతం అలరించింది. యామిని,ప్రణీత సాయి ల శివతాండవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు కు 46 మందికి ప్రధానోపాధ్యాయులు మరియు ఎస్ఎంసి చైర్ పర్సన్ బహుమతి ప్రధానం చేశారు తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఉమామహేశ్వరరావు, మురళీధరరావు, శ్రీనివాసరావు, సుబ్బారావు,లక్ష్మీపార్వతి,లక్ష్మీ ప్రసన్న సుబ్బారావు,దీప్తి, పల్లవి,బాలు మొదలగు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## యాజలి హైస్కూల్‌లో బాలల దినోత్సవం

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం యాజలి హైస్కూలులో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.పూర్వ విద్యార్థులు బుద్దాం గ్రామ సర్పంచ్ నర్రా ముసలయ్య,వాకా శివ శంకరరావు లు 50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయులు సుగుణమణి,ఇంచార్జి హెచ్ ఎం శ్రీనివాసరావు,ఈసాక్, మెర్సీ తదితరులు పాల్గొన్నారు.

## దరిశి ఎమ్మెల్యే బూచేపల్లిపై కేసు నమోదు

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా వైసీపీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 12న వైసీపీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై దర్శిలో ఆ పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అధికారి ఇచ్చిన నిబంధన లు ఉల్లంఘించి, చట్ట వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి, శాంతి భద్రతలకు భంగం కల్గించి, ప్రజలకు ట్రాఫిక్ పరంగా తీవ్ర అంతరాయం కల్గించి నందు వలన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యం.మురళి తెలిపారు. ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డితో పాటు మరో 30 మందిపై కూడా కేసు నమోదు చేసినట్లు మరికొందరిని గుర్తించాలని వారిపై కూడా కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ ఎం.మురళి తెలిపారు.

# బడుగు బలహీన వర్గాలకు అండగా సిపిఐ

కనిగిరి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కనిగిరి నియోజకవర్గ సమితి కార్యవర్గ సమావేశం శుక్రవారం కనిగిరిలోని స్థానిక దరిశి చెంచయ్య భవనము నందు నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో సిపిఐ ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు. రాబోయే డిసెంబర్ 26 కు సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి అవుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ నిలిచిందని కొనియాడారు. కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక




వర్గాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన 11 ఏళ్ల కాలంలో దళిత గిరిజన మైనారిటీ వర్గాలపై దాడులు పెరిగాయని తెలిపారు. దేశంలో మతోన్మాద పాలన పెరిగి అనిచివేత అంటరానితనం కుల మత వివక్ష హింస పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు. ఈనెల 18న ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద, మార్కాపురం, కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఈనెల 18న కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించబోయే ధర్నా ప్రతి ఒక్కరు తరలిరావాలని కోరారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసీన్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రవీంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్, సిపిఐ రైతు సంఘం నాయకులు గుజ్జుల బాల్రెడ్డి, ఏఐటియుసి నాయకులు కాసింపీ రా, పలు శాఖల సమితి సభ్యులతో పాటు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రొలులోని శ్రీమారు రామరావు శాఖ గ్రంథాలయంలో 58 వ జాతాయ గ్రంధాలయ వారోత్సవములన భట్టిప్రోలు మండల విద్యా శాఖ అధికారి ఎన్ దేవరాజు ప్రారంభిం చారు. గ్రంధాలయ స్థలదాత కుమారులు మాటూరు నాగ మురళీకృష్ణ,నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి,జ్యోతి ప్రజ్జలన చేసారు.మండల విద్యాశాఖ అధికారి దేవరాజు మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని విద్యార్థులు క్రమం తప్పకుండా గ్రంథాలయాలకు రావాలని తెలియ చేసారు.శ్రీమాఊరు నాగ మురళీకృష్ణ మాట్లాడుతూ న వంబరు 14న నెహ్రు జ యంతి సందర్భంగా మనం బాలల



దినోత్సవం జరుపు కుంటున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల తో గ్రామపుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బోలిశెట్టి శ్రీనివాసరావు, విశ్రాంత లైబ్రేరియన్ కోట వెంకట సుబ్బారావు, శాఖ గ్రంధాలయ అధికారి కలపాల సుభాష్ చంద్ర బోస్,పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముగిసిన పెద్దమ్మతల్లి ఉత్సవాలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని వి.ఆర్.నగర్ నందు వెలసిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం మహిమాన్వితమైన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి వార్షికఉత్సవ పూజలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరిరోజు శుక్రవారం దేవస్థానం నందు శ్రీరాచూరి పెద్దమ్మతల్లి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా నిర్మించిన యాగశాల నందు ఉభయదాతలచే వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య శతచండీయాగ హెూమపూజలు నిర్వహించి భక్తుల హర్షధ్వానాల మధ్య పూర్ణాహుతి



కార్యక్రమం నిర్వహించి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.సాయంత్రం అమ్మవారి వార్షికోత్సవ ఉత్సవాలు సందర్భంగా పెద్దమ్మతల్లిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో నెలకొల్పి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా పాల్గొని పెద్దమ్మతల్లిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## డా. డి.వి.ఆర్. సైనిక్ స్కూల్‌లో బాలల దినోత్సవ ర్యాలీ

ఇంకొల్లు మేజర్‌న్యూస్: బాలల దినోత్సవం సందర్భంగా డా. డి.వి.ఆర్. సైనిక్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం పాఠశాల ప్రధాన గేటు వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి ఇంకొల్లు గ్రామంలోని రోటరీ స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. “నేటి బాలలే రేపటి పౌరులు” అనే నినాదంతో సాగిన




ర్యాలీ ద్వారా విద్యార్థులు ప్రజల్లో సామాజిక సందేశాలు చేరవేశారు.ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ సమైక్యత కొరకు కృషి చేయాలని, భవిష్యత్తులో దేశ రక్షకులుగా ఎదగాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. భారత సమాజాన్ని నూతన దిశగా తీసుకువెళ్లే బాధ్యత విద్యార్థుల దేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు అందిస్తున్న సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గోరంట్ల సుబ్బారావు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.

## మండల బిజెపి కన్వీనరుగా రామకృష్ణ నియామకం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల భారతీయ జనతాపార్టీ కన్వీనరుగా సిఎస్ పురం పట్టణానికి చెందిన పాశంరామకృష్ణ, కోకన్వీనరుగా రెబ్బా చౌడయ్యలను జిల్లా బిజెపి అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు నియమించారు. శుక్రవారం పామూరులో బిజెపి నాయకులు కార్యకర్తల సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు సెగ్గెంశ్రీనివా సరావు సమక్షం లో నియోజకవర్గ బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసరావు మండల బిజెపి కన్వీనర్, కోకన్వీనరులను నియమించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ నూతనంగా నియమితులైన కన్వీనర్,కోకన్వీనర్ మండలంలో గ్రామస్థాయి లో పర్యటించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు



ప్రజలకు వివరించి బిజెపి బలోపేతానికి కృషిచేయాలని అన్నారు.అనంతరం బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీమెజారిటీ సీట్లతో ఘన విజయం సాధించడంపై మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సెగ్గెం శ్రీనివాసరావు, నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, ఇండ్ల వెంకట సత్యం, జాజం సుబ్బయ్య, పాశంరామకృష్ణ, సాదు వెంకటేశ్వర్లు, పి.రమణారెడ్డి, చెన్నయ్య, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## చిన్న నాంచారయ్యకు నివాళులర్పించిన వరికూటి

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు పుసులూరి కిరణ్ తండ్రి కీర్తిశేషులు పుసులూరి చిన్న నాంచారయ్య నిన్నటి రాత్రి స్వర్గస్తులైనారు.వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు శుక్రవారం ఉదయం వైసీపీ నాయకులతో కలిసి చిన్న నాంచారయ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అశోక్ బాబు వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమస్యలు పరిష్కరించాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం ద్వారా అనేక రకాలైన సమస్యలు వస్తున్నవని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ రేపల్లె డిపో కార్యదర్శి ఎన్ వి.సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏపియస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ ర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్)గా రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి ద్వారా వస్తున్నా సమస్యలు ఇతర ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిపోల వద్ద నిరసన ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ బస్సులు సరిపోవటం లేదు ఓవర్ లోడ్ వల్ల రిపేర్లు వస్తున్నవి ఆ సమస్యలకి సిబ్బందిని బాధ్యులుగా చేస్తూ ప్రయాణికులు చాలా చోట్ల సిబ్బంది మీద దాడులు చేస్తున్నారని తెలిపారు. అక్రమ సస్పెన్షన్‌లు చేస్తున్నారు ఈ కాలంలో ముందుకు వచ్చినాస్త్రీ శక్తి ద్వారా వచ్చే సమస్యలు పరిష్కరించాలి అన్నారు. అక్రమ సస్పెన్షన్లు ఆపాలి, 1/2019 సర్కులర్ ప్రమాణాలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. సిబ్బందిపై దాడులు అరికట్టాలని పనిగంటలు పెంపును ఆపాలని తక్షణం 11 వేల మంది సిబ్బందిని నియమించాలని విద్యుత్ బస్సుల నిర్వహణ ఆర్టిటిసికే యిచ్చి అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రేపల్లె డిపో నాయకులు ఎ.సత్యనారాయణ, సురేష్ , నాగేశ్వరరావు,ప్రసాద్, దుర్గారావు, సుబ్బారావు, భాస్కర రావు, సాంసన్,బసవరాజు,రత్నరాజు సిఐటియు నాయకులు వై.కిషోర్, కె.ఆశ్విరాథం,డి.అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.



## హెూరిజోన్ పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవం

వేటపాలెం మేజర్ న్యూస్ : వేటపాలెం మండలంలోని రామన్నపేటలో గల హెూరిజోన్ పబ్లిక్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. పి. రవికుమార్ మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడాపోటీలు నిర్వహించామని తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో స్కూల్ కమిటీ అధ్యక్షురాలు డా. పి. హరిణి, ప్రిన్సిపాల్ ఎం. ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో వినోదాన్ని పంచారు.



## గర్ల్స్ హైస్కూల్‌లో బాలల దినోత్సవం

వేటపాలెం మేజర్‌న్యూస్: నవంబర్, 14 బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రధాన ఉపాధ్యాయులు దేవరకొండ. సరోజిని తెలియజేశారు. ముందుగా స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. స్వాతంత్రోద్యమ నాయకులు మరియు ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మన దేశానికి చేసిన సేవ గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. చివరిగా విద్యార్థులకు స్వీట్స్ పంచిపెట్టారు.



## హెల్మెట్ ధరించండి: ఎస్ఐ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు నుంచి వెల్లంపల్లి రోడ్డు మార్గంలో స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలి అనుకోని సంఘటన జరిగినప్పుడు ప్రమాదాల సంభవించినప్పుడు హెల్మెట్ వారి ప్రాణాల నుంచి రక్షించి కాపాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




రేపల్లె, మేజర్‌న్యూస్: చిన్న వయసు నుంచి చదువు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ప్రోగ్రాం మేనేజర్ ఎన్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని మండలం పరిధి లోని బాలల స్నేహ గ్రామాలు అయిన కారుమూరు, పెనుమూడి, చోడయపాలెం, విశ్వేశ్వరం, పిరట్లంక, తుమ్మల, నల్లూరిపాలెం పోటుమెరక ఆయా గ్రామపంచాయతీల యందు గ్రామ బాలల రక్షణ కమిటీ బాలల పంచాయతీ అధ్యక్షతన చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలు, గ్రామ బాలల రక్షణ కమిటీ సభ్యులు ఆయా గ్రామ పరిధిలో ఉన్న పంచతి సెక్రటరీలు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సెక్రటరీలు, బాలల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు మహిళలు డ్వాక్రా యానిమేటర్లు ఆయా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బాలల దినోత్సవం పురస్కరించుకుని చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొని మాట్లాడుతూ బాలలు చిన్న వయసును నుంచే మంచి మార్గం వైపు వెళ్లాలని అందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అన్ని విధాలుగా ఉంటాయని తెలిపారుఈ కార్యక్రమంలో డ్వాక్రా యానిమేటర్లు, అంగన్వాడి వర్కర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు. చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ క్లస్టర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ రత్నా ఏంజెల్ ఝాన్సి వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో బాలల దినోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: పిల్లలపై ఆయనకు ఉన్న అపార ప్రేమ వారి భవిష్యత్తుపై ఉన్న దృష్టి విద్య మ సంరక్షణ మీద ఆయన చూపిన శ్రద్ధను స్మరించుకుంటూ బాలల దినోత్సవం జరుపుకుంటామని సిడిపిఓ మారుపూడి సుచిత్ర తెలిపారు. శుక్రవారం చాచా నెహ్రూ జన్మదినోత్సవ పురస్కరించుకొని బాలల దినోత్సవ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పిల్లల హక్కులు వారు ఆరోగ్యంగా సంతోషంగా ఎదగడానికి సమాజం తీసుకోవాల్సిన బాధ్యతలను గుర్తు చేసే రోజు ఇదే అన్నారు. బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకుంటారు. స్వాతంత్ర్య భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రీ-స్కూల్ పిల్లల కోసం లెమన్ స్పూన్ రేస్, రన్నింగ్ రేస్, మ్యూజికల్ చెయిర్స్ వంటి ఆట పాట కార్యక్రమాలను ఆనందభరి తంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హిమబిందు, రాధిక, అంగన్వాడి కార్యకర్తలు దుర్గా, శిరీష, తల్లులు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే -రేపటి పౌరులు



కనిగిరి, మేజర్‌న్యూస్: నేటి బాలలే రేపటి పౌరులని కనిగిరి సీడీపీఓ సరోజిని అన్నారు. పట్టణంలోని 9వ వార్డ్ బీసీ కాలనీ,బొగ్గులగొంది అంగన్వాడీ సెంటర్‌లలో చిన్నారుల తో కలసి చిల్డ్రన్స్ డే వేడుకలను కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 0-6సం వత్సరాల వయసులో పిల్లలు శారీరకముగా మానసికంగా పెరుగుదల ఎక్కువగా ఉంటుందని అలాంటి బాల్యన్ని నిర్బంధ విద్యకు ప్రోత్సహించ వద్దని ఆట పాటలతో కూడిన విద్యను అందించే అంగన్వాడీ సెంటర్ లకు పంపించాలని, అంగన్వాడీ సెంటర్‌లలో నాణ్యమైన ప్రీ స్కూల్ చదువుతో పాటు నాణ్యత తో కూడిన పౌష్టికహారం అందిస్తారని తల్లులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్స్ సుమతి, ధనలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ రవికుమారి, సుజాత, అంకమ్మ, ఆయాలు గౌసభి, పర్వీన్, తల్లులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో చిల్డ్రన్స్ డే వేడుకలు

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని డిజిపేట అంగన్వాడీ కేంద్రం నందు అంగన్వాడీ కార్యకర్తలు సరళ,రఫియా అధ్వర్యంలో ఐసిడిఎస్ సీడీపీఓ ఆషాబేగం సమక్షంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు చిత్రపటాలు మెమోంటోలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ చాచానెహ్రూకు పిల్లలంటే అమితమైన ప్రేమ అని అందుకు గుర్తుగా ప్రతిరోజూ గులాబీని ధరించే వారని నెహ్రూ జయంతి సందర్భంగా చిల్డ్రన్స్ డే వేడుకలు జరుపుకుంటామని అని తెలిపి చిన్నారులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఆషాబేగం, సూపర్‌వైజర్ దేవకృపావరం, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్యామ్యూల్, అంగన్వాడీ కార్యకర్తలు సరళ, రఫియా, సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రైనేజ్ వాటర్ మళ్లింపుకు ఎంపీడీవో చర్యలు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రెడ్డిచెర్ల గ్రామంలో గ్రామంలోని డ్రైనేజీ వాటర్ అంతా ఊరు వెలపలకు వచ్చి పొలంలో చేరి పొలం యజమాని పంటకు ఇబ్బంది కలిగిస్తుండడంతో మళ్లింపుకు వెంటనే చర్యలు చేపట్టాల్సిందిగా ఎంపీడీవో ఎస్ సత్యం స్థానిక కార్యదర్శికి ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం నాడు స్థానిక డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావుతో కలిసి గ్రామంలోని



సచివాలయాన్ని సందర్శించి, అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను కార్యదర్శిని అడిగి తెలుసుకుని, వెంటనే మురుగునీరు ఊరి బయటకు వెళ్లి పొలాల యజమానులు ఇబ్బందులు పడుతున్నారని, ఆయన దృష్టికి తీసుకురాగా సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి డ్రైనేజీ కాలువల పూడికతీతను, అలాగే ఊరు వెలుపలకు వచ్చిన డ్రైనేజీ వాటర్ ను మళ్ళించడానికి కావాల్సిన చర్యలకు వెంటనే ఎస్టిమేషన్లు తయారు చేసే ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అపూర్వ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలో చోరీ



పిట్టల వానిపాలెంమేజర్ న్యూస్: మండలంలోని జి ఎన్ పాలెం గ్రామంలో ఉన్నటువంటి అపూర్వ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో నిన్న రాత్రి గుర్తు తెలియని దొంగలు సదరు గ్యాస్ కార్యాలయంలోనికి తలుపులు పగలగొట్టి కార్యాలయంలో ఉన్న సరుగులో ఉన్నటువంటి 10000/- రూపాయలనుదొంగిలించుకుని వెళ్ళినారని అపూర్వ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం మేనేజర్ చందోలు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన రిపోర్టుకు చందోలు ఎస్ఐ మర్రి వెంకట శివ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద చామ చెంచు గూడెంలలో ఏసీఎం 5శాతం దోమల మందు పిచ్చికారి చేయడం, దోమలు కుట్టకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి, నులిపురుగులు వలన రక్తాహీనత సంభావిస్తుందని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించాలని డాక్టర్ యగ్నిక్ తెలియజేశారు. సిహెచ్‌ఓ హబీబ్ ఖాన్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకొనవలసిన జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటించాలని, ఆకుకూరలు, పాలు తీసుకోవాలని, ఐరన్ టాబ్లెట్లు, మునగ ఆకు వాడకం వలన రక్తహీనత రాకుండా ఉంటుందన్నారు. మలేరియా సూపర్వైజర్ అధికారి కందుల ఇజ్రాయిల్ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా దోమతె రలు వాడాలని, నీరు నిలువవుందకుండా చూడాలని, ప్రతి శుక్రవారం పాత్రలు శుభ్రం చేసుకోవాలని, టైర్లు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ గ్లాసులు లేకుండా చూడాలని, జ్వరాలు వచ్చిన వెంటనే పిహెచ్సికి వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ వెంకటేశ్వరరెడ్డ్, అంగన్వాడీ కార్యకర్తలు, గూడెం ప్రజలు పాల్గొన్నారు.



## స్వామిత్వ ప్రత్యేక గ్రామసభ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అనంతరం గ్రామంలో శుక్రవారం సామిత్వ ఫేస్ టు ప్రత్యేక గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ముప్పూరు వెంకటేశ్వరరావు పాల్గొని ఇంటి కొలతలు సంబంధించి 278 పిపియం గాను 52 పిపిఎం చదివి వినిపించడం జరిగింది. అనంతరం వాటిని ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంటి కొలతల విషయంలో అభ్యంతరాలను అనుబంధం మూడులో అనుకూలతను అనుబంధం రెండులో రిజిస్టర్ చేసి నమోదు చేయవలెనని తెలిపారు. ప్రత్యేక గ్రామసభలను సంబంధించిన ఫోటోలు, రిజిస్టర్లను, వీడియోలను భద్రపరుచుకోవాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి శివరామరాజు, ఉప సర్పంచ్ కసుకుర్తి భాస్కర్, ఇన్చార్జి ఎంపిడిఓ రామ సుబ్బారావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రామచంద్ర నగర్ పాఠశాలలో నెహ్రూ జయంతి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రామచంద్రనగర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నెహ్రూ జయంతిని శుక్రవారం నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె. నాయబ్ రసూల్ మాట్లాడుతూ "పిల్లలను ఎంతో ప్రేమించిన నెహ్రూ గారి ఆలోచనలు ప్రతి బాలుడికి ప్రేరణగా నిలవాలి" అని పేర్కొన్నారు. బాలల దినోత్సవాన్ని నెహ్రూ పుట్టినరోజున జరుపుకోవడం వెనుక ఆయనకు చిన్నారులపై ఉన్న అపారమైన అభిమానం కారణమని తెలిపారు. ఉపాధ్యాయుడు ఎస్. నాగమల్లేశ్వరరావు విద్యార్థులు నెహ్రూ గారి జీవిత చరిత్రను చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ చి. సురేంద్ర కార్యక్రమానికి హాజరై విద్యార్థులను అభినందించారు. అనంతరం పిల్లలకు గిఫ్టులు, చాక్లెట్లు పంపిణీ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం ప్రభుత్వ లక్ష్యం





పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజి మాలదేవి శుక్రవారం దోర్నాల మండలం ఏపీ మోడల్ స్కూల్, మెయిన్ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను,ప్రభుత్వ ఉన్నత పాఠశాల,తుమ్మల బైలు గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూరిబాయ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రేషన్ షాపులను అకస్మిక తనిఖీలు నిర్వహించారు. దోర్నాల గ్రామంలోని రేషన్ షాపులు తనిఖీ చేశారు. రేషన్ పంపిణీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. స్టాకును పరిశీలించారు.మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చే మెన్ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం భోజనం సక్రమముగా అందించాలన్నారు. వంటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మెయిన్ స్కూల్లోవంటలు కట్టెలతో కాకుండా గ్యాస్‌తో వంటలు నిర్వహించాలని ఆదేశించారు. స్కూల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఎంఈఓలకు సూచించామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోపండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు గంజి మాలదేవి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో నెహ్రు పాత్ర ఎడలేనిదని మహాత్మా గాంధీ నేతృత్వంలో దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారని స్వతంత్ర భారత తొలి ప్రధానిగా ఎన్నో సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారని ఆయన మేధస్సు ప్రజ్ఞా పాటవాలు మన దేశ పునాదులను బలంగా నిర్మించాలని అన్నారు. ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. విద్యార్థులందరూ ఆయన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ప్రసన్నతాంజలి, ఎంఈఓ బి.మస్తాన్ నాయక్, ఎంఈఓ 2 కొండలరావు, సిడిపి ఓ.లక్ష్మీబాయి, సూపర్వైజర్ ఎన్.అంజమ్మ, ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామ నాయక్, సిహెచ్. రామానాయక్., వి.నాగమూర్తి, జి..విజయ మాణిక్యం,. ఎన్.అనసూయ దేవి, రహమాన్, వెంకట శివ, అబ్దుల్ సలాం, కిరణ్ కుమార్, పోలయ్య రాణి, సౌజన్య, ఆవులయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఎంపిడివో సమీక్ష



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని 1, 2, 3 సచివాలయంలో ఎంపీడీవో ఎస్ సత్యం డిప్యూటీ ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి డి.బ్రహ్మయ్య ద్వారా మూడు సచివాలయాల్లో ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన సర్వేలు ఇతర పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని సచివాలయాల వారిగా సమీక్షించడం జరిగింది. ప్రభుత్వం నిర్దేశించిన కౌశలం, సిటిజన్ ఈకేవైసీ,తల్లికి వందనం, చిన్నారుల బయోమెట్రిక్ నూతన నికరించడం, వాహన దాత ఆధార్ సీడింగ్, ఇలా అన్నీ సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రోగ్రెస్‌ను సిబ్బంది అందరితో కలిసి సమీక్షించి వేగవంతం చేయటానికి కావలసిన సూచనలు, సలహాలు ఇస్తూ అన్నీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. సచివాలయాల్లో హాజరు పట్టి, మూమెంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్, ఇతర రికార్డులను, పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రాముఖ్యంగా డి డి వో లుగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులు సంబంధించిన సచివాలయ సిబ్బందికి, పై అధికారుల నుండి వచ్చే సమాచారాన్ని కచ్చితంగా తెలియజేస్తూ, సమన్వయంతో బాధ్యతగా పని చేయించాల్సిన అవసరం ఎంతైతే ఉందో, అదే విధంగా పనిచేయని సిబ్బందిపై పై అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతకూడా అంతేఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

కనిగిరి, మేజర్‌న్యూస్: ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం 90కోట్లు నిధులు విడుదల చేయడం పట్ల ముస్లిం మైనారిటీ నాయకులు కనిగిరి ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జంషీర్ అహ్మద్, టౌన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ కమిటీ సభ్యులు రోషన్ సంధాని, కనిగిరి టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, షేక్ నజీముద్దీన్, షేక్ రహీమాన్, షేక్ ఖాజా, షేక్ ఇస్మాయిల్, షేక్ కరీముల్లా, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఫార్మసీ మొదటి ఏడాది విద్యార్థుల స్వాగతం




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని క్విస్ ఫార్మసీ కళాశాలలో 2025 - 26 విద్యాసంవత్సరం ఫార్మసీ విద్యార్థుల స్వాగత (ఇనాగురల్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా క్విస్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు స్వాగతం చెప్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి మొదటి ఏడాది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మొదట సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్వాగతం పలికారు. క్విజ్ ఫార్మసీ కళాశాలను ఎంచుకున్నందుకు బి ఫార్మసీ విద్యార్థులకు, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్‌ల విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థుల కష్టపడే తత్వాన్ని అలవార్చుకుని క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దర్శి సీఐ వై రామారావు కోరారు. ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో దర్శి పోలీసులు పట్టణంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామారావు మాట్లాడుతూ కష్టపడి చదువుకొని ఉజ్వల భవిష్యత్తు పొందాలని కన్న తల్లిదండ్రులకు చదివిన పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. సుమారు 60 మంది విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు, నోట్ బుక్స్, స్వీట్లు పంచారు. కార్యక్రమా నికి ముందుగా నెహ్రూ చిత్రపటానికి సిఐ రామారావు, ఎస్సై యం. మురళి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కెజిబివిలో బాలల దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారత మాజీప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా శుక్రవారం సిఎస్ పురం కస్తూర్బా గాంధి విద్యాలయం నందు బాలల దినోత్సవం వేడుకలను ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సీడీపీఓ, పలువురు మాట్లాడుతూ చాచానెహ్రూకు బాలలంటే అత్యంత ప్రీతికరమని అందు కోసం నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని అదేవిధంగా విద్యార్థినుల కష్టపడి చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ షేక్ ఆషాబేగం, ప్రిన్సి పాల్ రేష్మ, సిబ్బంది, విద్యార్థినులు ఉన్నారు.

